

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 3 జూన్ 2025 పేజీలు 8


- ముఖ్యఅతిథిగా ప్లానింగ్ బోర్డ్ చైర్మన్ చిన్నారెడ్డి
- అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్, ఎస్పీలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రసంగిస్తున్న జి.చిన్నారెడ్డి

# తెలంగాణ సంబురం



నాగర్‌కర్నూల్ పోలీస్ పరేడ్ గ్రౌడ్‌లో జాతీయ పతాకాన్ని ఎగరవేస్తున్న ప్లానింగ్ బోర్డ్ చైర్మన్ డా.చిన్నారెడ్డి



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** నాగర్‌కర్నూ ల్ జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌడ్‌లో సోమ వారం ఉదయం తెలంగాణా రాష్ట్ర అవతర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా ప్లానింగ్ బోర్డ్‌వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. తొలుత అమర వీరుల స్థూపం వద్ద ముఖ్య అతిది జి.చిన్నారెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌ల తో పాటు ఇతరజిల్లా మండల అధికా రులు పుష్పగుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకా న్ని ఆవిష్కరించారు. తెలంగాణా అమర వీరుల కుటుంభ సభ్యులకు సన్మానం చేశారు. జిల్లా ప్రగతి నివేదిక ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడు తూ జిల్లా ప్రగతి నివేదిక చదివివినిపించారు. మహాల క్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో దాదాపు 5కోట్ల 70లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించు కున్నారని దాదాపు 257కోట్ల 21లక్షల రూపాయలు మహిళలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. గృహజ్యోతి పథకంక్రింద లక్షా9వేల 882గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ ఇచ్చినట్లు, రైతుభరోసా కింద 2లక్షల 47వేల మందిరైతుల ఖాతాలలో యాసంగికి 247కోట్ల 80లక్షల రైపాయలు జమ చేసినట్లు తెలిపారు. రుణ మాఫీకి సంబందించి లక్షా 9వేల 206మంది రైతులకు 63లక్షల రూపాయల రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. రైతుభీమా, వైద్య రాజీవ్ రోగ్య శ్రీ, వంటగ్యాస్, పౌరసరఫరాలశాఖ, కులగణన, వరికొనుగోలు, సన్న వడ్లకు బోనస్, విద్యాశాఖలో ఆదర్శ పాఠశాలల, నీటిపారుదల ప్రాజెక్టులు, ఇందిరగిరిజల వికాసం, ఇజిఎస్, పింఛన్లు, స్త్రీనిధి రుణాలు,

మిగతా 2లో

# రైతు సేవలో రాష్ట్ర సర్కార్

- పంట రుణాల మాఫితో భరోసా
- సన్న బియ్యం రైతుకు బోనస్ ప్రోత్సాహం
- జిల్లాకు పదివేల ఇందిరమ్మ ఇళ్ళు
- తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి జూపల్లి





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని, సన్నబియ్యం పండించిన రైతులకు బోనస్‌ను ప్రోత్సహకంగా అందించడం జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో కోట్లాది రూపాయాలు జమ చేయడం జరిగిందని తెలిపారు. పంట రుణాల మాఫితో రైతుకు అండగా నిలిచామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి,

మిగతా 2లో

# దేశంలోనే గొప్పది ఇందిరమ్మ ఇండ్ల పథకం

## - జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** దేశంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ఒక గొప్ప పథకమని, ఇతర ఏ రాష్ట్రంలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఇచ్చే పథకం లేదని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెట్రో ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26న పైలెట్ గ్రామాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించారని, ఇప్పుడు రెండో దశలో నారాయణ పేట పట్టణంలో 347 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. మంజూరీ పత్రాలను అందుకున్న లబ్ధిదారులంతా వెంటనే తమ తమ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించుకోవాలని కలెక్టర్ సూచించారు. హౌసింగ్ అధికారులు మీ వద్దకు వచ్చి మీమీ స్థలాల్లో మార్కింగ్ ఇస్తారని, బేస్మెంట్ స్థాయిలో లక్ష రూపాయలు ఇస్తారని, తర్వాత రూఫ్ లెవెల్, ఆ తర్వాత ఇంటి నిర్మాణం పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇతర జిల్లాలో ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మన జిల్లాలోనూ నిర్మాణాలు ప్రారంభించకపోతే వెనక బడి పోతామని వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని ఆమె సూచించారు. లబ్ధిదారులందరికీ కలెక్టర్ ఈ సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ

మిగతా 2లో

- తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- సామాజిక న్యాయంలో తెలంగాణ దేశానికే ఆదర్శం
- రాష్ట్ర ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ ఎన్ ప్రీతం







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సోమవారం జిల్లా ఐడిఓసి ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రీతం హాజరయ్యారు. ముఖ్యఅతిధి తో పాటు వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు ముఖ్యఅతిథి ముందుగా కలెక్టర్, శాసనస భ్యులతో కలిసి తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పగు చ్ఛంతో నివాళిఅర్పిం చారు. అనంతరం పోలీ సు బలగాల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా యంత్రాంగం తరుపున ముఖ్య అతిథికి ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలకు శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం జయ జయ హే తెలంగాణ గీతాలాపన చేశారు.

మిగతా 2లో

సూర్య
www.suryaa.com



## నాగర్‌కర్నూల్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

అటవీశాఖ తదితర అంశాల పై నివేదిక సమర్పించారు. నూతనంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లకు సంబందించి జిల్లాలో మొదటి విడతలో 861ఇండ్లు మంజూరు కాగా 476ఇండ్లు మార్కింగ్ చేయడం జరిగిందని, ఇందులో 224ఇండ్లు బేస్ మెంట్ వరకు పూర్తయినట్లు తెలిపారు. రెండవ విడతలో ఎమ్మెల్యేలు 9వేల 704ఇండ్లు ప్రతిపాదించగా 4వేల 856ఇండ్లు మంజూరయినట్లు తెలిపారు. భూభారతికి సంబందించి ఈనెల 3నుండి గ్రామరెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేడా రాజేష్ రెడ్డి, అదనపుకలెక్టర్లు అమరేందర్, దేవసహాయం ఇతరజిల్లా అధికారులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలను తెల్పుతూ స్టాళ్లు ఏర్పాటు చేశారు.

## వనపర్తిలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ వేదికగా ఏఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరీమణుల పోటీలను ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులకు, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పోరాడిన వారి కుటుంబ సభ్యులను సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు చేసిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఐడిఓసి ఆవరణలో పోలీస్ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా వైద్యశాఖ, జిల్లా వ్యవసాయ శాఖ, పురపాలక, గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను ముఖ్య అతిథితో పాటు, కలెక్టర్, ఎమ్మెల్యే సందర్శించి తిలకించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

## దేశంలోనే గొప్పది ఇందిరమ్మ ఇండ్ల పథకం

(మొదటి పేజీ తరువాయి)

ఇండ్ల పథకాన్ని గ్రామాలలో ప్రారంభించడం జరిగిందని, ఇప్పుడు పట్టణాలలో అమలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని యనమ ప్రాతిపదికన విభజించి లబ్ధి చేకూరుస్తున్నట్లు ఆమె చెప్పారు. పట్టణానికి 450 ఇండ్లు అలాట్ అయ్యాయని, ప్రస్తుతానికి 347 మంది లబ్ధిదారులకు మంజూరీ పత్రాలను ఇస్తున్నామన్నారు. మొదటగా సొంత జాగా ఉన్న వారికి ఇండ్లు ఇస్తారని, సొంత జాగా లేని వారికి కూడా తర్వాత ఇస్తారని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా మరే రాష్ట్రంలో లేదని ఆమె స్పష్టం చేశారు. గత పదేళ్లుగా ప్రజలు ఇండ్లు, రేషన్ కార్డులు కోసం ఎదురు చేశారని, ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇండ్లతోపాటు అర్హులైన వారికి రేషన్ కార్డులు కూడా మంజూరు చేస్తుందన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ హయాంలోనే ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తారన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్ర సృష్టించిందన్నారు. ఇక సన్న బియ్యం పథకం గురించి హామీ ఇవ్వకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్నారని తెలిపారు. ఇదో గొప్ప నిర్ణయం అన్నారామె. రేవంతన్న మన జిల్లా వాసి అని, ఇక్కడి నుంచే సీఎం అయ్యారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, కొంత జాప్యం ఏర్పడిన పథకాల అమలు కొనసాగుతుందన్నారు. వచ్చిన పథకం గురించి ఎవ్వరూ చెప్పరని, రాని దాని గురించి ఎక్కువ అడుగుతారని ఆమె వ్యాఖ్యానించారు. మీ కోసం ఇంత చేస్తున్న ప్రభుత్వం పై, సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే లపై ప్రజల ఆశీర్వాదం ఉండాలని ఆమె కోరారు.

**రెండు వారాలు ఇబ్బందులు తప్పవు :** నారాయణపేట జిల్లా ఆసుపత్రి పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో తప్పని పరిస్థితిలో మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల మెడికల్ కళాశాలకు మార్చడం జరిగిందని, ప్రజలంతా సహకరించాలని ఎమ్మెల్యే పర్నికా రెడ్డి కోరారు. వర్షాల కారణంగా పాత ఆసుపత్రిలో ఏదైనా ప్రమాదం జరిగితే చాలా నష్టం కలిగే అవకాశం ఉంటుందని ఆమె చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆస్పత్రిని మెడికల్ కళాశాల లోకి మార్చడం జరిగిందని తెలిపారు. పాత ఆస్పత్రిలో సీటీ స్కాన్ అందుబాటులో ఉండేది కాదని, ఇప్పుడు కొత్త మెడికల్ కళాశాల లోకి మార్చిన ఆస్పత్రిలో సీటీ స్కాన్ అందుబాటులోకి వస్తుందని ఆమె హామీ ఇచ్చారు. అదొక మెడికల్ హబ్ గా మారుతుందని ఆమె తెలిపారు. అయితే ఆర్టీసీ బస్సులను మెడికల్ కళాశాల లోపలికి వెళ్ళే విధంగా డిపో అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ నెంబర్ పోషల్ రాజేష్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ కొన%శీ%గేరి హనుమంతు, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సుధాకర్, బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సలీమ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతు సేవలో రాష్ట్ర సర్కార్

(మొదటి పేజీ తరువాయి)




సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని వివరించారు. రైతు భరోసా పథకం క్రింద యాసంగి 2024-25 సీజనుకు గాను జిల్లాలోని మొత్తం 2,50,239 మంది రైతులకు గాను 250.78 కోట్లు కేటాయించడం జరిగింది. మరియు 1,88,836 మంది రైతులకు 158.16 కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగింది. రైతు భీమా పథకం క్రింద ప్రమాదవశాత్తు ఏదైనా కారణం చేత చనిపోయిన రైతుల నామినీ ఖాతాలలో ఒక్కోక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున ఇప్పటి వరకు 5,774 మంది రైతుల నామినీ ఖాతాలలో 288.7 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగినది. పంట రుణ మాఫీ పథకం క్రింద జిల్లాలో అర్హులైన 76,385 మంది రైతులకు సంబంధించి 597.05 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగినది. గడచిన వానకాలం – 2024 లో 3,48,878 సాదారణ విస్తీర్ణముకు గాను 3,48,783 ఎకరాలు సాగు అయింది. ఈ సారి వానకాలం – 2025లో 3,64,113 ఎకరాలు వివిధ పంటల కింద సాగవుతుంది అని అంచనా వేయడం జరిగింది. పౌరసరఫరాల సంస్థ ద్వారా ఖరీఫ్ 2024-25 సీజన్లో రైతుల నుండి 91,855.88 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి 213.09 కోట్లు మరియు 62,659.32 టన్నుల సన్నబియ్యం కొనుగోలుకి బోనస్ కింద 31.29 కోట్లు తెలంగాణ ప్రభుత్వం చెల్లించడం జరిగింది. మరియు రబీ 2024-25 సీజన్లో 26,504 మంది రైతుల నుండి 1,37,775.00 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు 22,348 రైతులకి 277 కోట్లు చెల్లింపు చేయడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు 10,693 ఇండ్లు మంజూరి కాబడి, ఇప్పటివరకు 670 ఇండ్ల పనులు మొదలైనవి. వాటిలో 190 ఇండ్ల బేస్మెంట్ లు కూడా పూర్తి అయ్యి, రాష్ట్ర ప్రభుత్వంచే 123 ఇండ్లకు, ఒక ఇంటికి రూ. లక్ష చొప్పున నిధులు విడుదల కాబడినవి. జిల్లాలో ఇప్పటికి దాదాపు 1.97 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 81 కోట్ల 43 లక్షల రూపాయల లబ్ధి చేకూరింది. గృహజ్యోతి పథకం ద్వారా 1,30,631 గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు జిల్లాలో ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది. ఈ పథకం కింద ఇప్పటి వరకు ప్రభుత్వం 41 కోట్ల 66 లక్షల రూపాయలను సబ్సిడీ అందజేసింది. మహిళా శక్తి కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, మూసాపేట మండలంలో మహిళా శక్తి క్యాంటీన్ లు ప్రారంభించడం జరిగింది. జిల్లాలో దేవరకద్ర, బాలానగర్ మండలం లలో మహిళా సంఘాల ద్వారా ఒక్కొక్కటి 4 కోట్ల వ్యయంతో రెండు సోలార్ ప్లాంట్ లను త్వరలో ప్రారంభించనున్నాం. 7 మండల మహిళా సమాఖ్య ల ద్వారా 7 బస్సులను ఒక్కొక్కటి 36 లక్షల రూ. ల వ్యయం తో కొనుగోలు కు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. 7 బస్సులను కొనుగోలు చేసి అర్.టి.సి.కి అద్దెకు ఇవ్వడం జరుగుతుంది. మహిళా సంఘాల ద్వారా జిల్లా కేంద్రం లో త్వరలో ఒక పెట్రోల్ పంపు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ధాన్యం నిల్వ చేసేందుకు 2 మినీ గోదాంలు మంజూరు చేయడం జరిగింది. 2024-25 సంవత్సరం లో మహిళా సంఘాల ద్వారా 75 వేల విద్యార్థినీ, విద్యార్థులకు రెండు జతల యూనిఫాం లు స్టిచింగ్ చేశారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలలు ప్రారంభం నాటికి ఒక జత యూనిఫాం స్టిచింగ్ చేయడం జరుగుతుంది. ఎస్.హెచ్.జి బ్యాంకు లింకేజీ: 4368 సంఘాలకు 385.57 కోట్లు 101% రుణాలు మంజూరు చేయడం జరిగినది. జిల్లాలో జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండలం పెద్దాయి పల్లి గ్రామంలో, దేవరకద్ర నియోజకవర్గం సి.సి.కుంట మండలం, దమగ్న పూర్ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం ఇటీవల మహబూబ్ నగర్ నియోజకవర్గంలో కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేయడం జరిగింది. ఆర్జీయూకేటీ, క్రింద ఐ.ఐ.ఐ.టి. మన మహబూబ్‌నగర్ జిల్లాకు మంజూరు అయింది. గ్రామీణ ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్య అదించేదుకు "జవహర్ నవోదయ విద్యాలయ" కూడా మహబూబ్‌నగర్ జిల్లాకు మంజూరు అయింది. మన రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ఏప్రిల్ 14, 2025 తారీఖున అమలులోకి తీసుకురావడం జరిగినది. మన జిల్లాలో మూసాపేట్ మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. రేపటి నుండి జూన్ 20 వరకు అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది. 2025 సంవత్సరం కొరకు అటవీ ప్రాంతాలలో 60 హెక్టర్ల బ్లాక్ ప్లాంటేషన్ చేయడానికి 80,000 మొక్కలు ప్రణాళిక చేయడం జరిగింది. మరియు గత సంవత్సరంలో 2024 నాటిన మొక్కలకు నిర్వాహణ కొరకు 31,000 మొక్కలు ప్రణాళిక చేయడం జరిగింది మొత్తం 1,10,000 మొక్కలు నాటడానికి ప్రణాళిక చేయడం జరిగింది. మిస్ వరల్డ్ 2025 కార్యక్రమంలో భాగంగా మే 16, 2025న మహబూబ్‌నగరు లోని పిల్లల మర్రిచెట్టు, జిల్లా పురావస్తు మ్యూజియం మరియు రాజరాజేశ్వర ఆలయాన్ని పోటిదారులు సందర్శించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** ఇల్లు లేని పేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుంది అని మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, పంచాయతీ సెక్రటరీ హాజీ.లక్ష్మీకాంత్ రెడ్డి. మాజీ విద్యా కమిటీ చైర్మన్ బాలరాజ్ అన్నారు. సోమవారం గాదిర్యాల్ గ్రామా లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుంది అని,ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్.ముతిమ్. బసప్ప. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు చంద్రయ్య. ఉపాధ్యక్షుడు ఆంజనేయులు. వై బుడ్డయ్య , సన్ డ్రెస్ అంజిలయ్య . హనుమంతు. ఇరువెంటి వెంకటయ్య. గోపాల్. అంజి. ఆశన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పల్లెగడ్డలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పల్లెగడ్డ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ కార్యక్రమానికి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హరలింగం,ఎంపీడీఓ జయరాం నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,ఎంపీఓ భద్రూ నాయక్,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ లు హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించి,ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు వీలైనంత త్వరగా,నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు ప్రభాకర్,శివకుమార్,కాంగ్రెస్ మండల యువత అధ్యక్షులు నీలకంఠ,నాయకులు నవాజ్ రెడ్డి,కొల్లూరు ఖాజామైనుద్దీన్,కామారం మాజీ సర్పంచ్ గోపాల్,దేవని ఆనంద్,రవీందర్ రెడ్డి,చిర్ప సత్యం,కొల్లి నర్సింలు,ఎరుకలి రాము,ఆదివాసి నాయకులు సంతోష్ నాయక్,పాండు,పంచాయతీ కార్యదర్శి అంజమ్మ,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలి -రాజ్ కుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రానున్న విద్యా సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేటలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. శాసనపల్లి రోడ్డు, నారాయణపేట పురవీధుల్లో తిరుగుతూ బడీడు పిల్లలను బడుల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. బడీడు పిల్లలను పనుల్లో పెట్టుకోకుండా వ్యాపారస్తులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి వారిని బడుల్లో చేర్పించాలని కోరారు. ఈ అవగాహన ర్యాలీకి ప్రజల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహనాయుడు, రుద్రారెడ్డి, ఎం.సంతోష్, శివరాజ్, వై.సంతోష్, మన్నె గోపాల్, నందుకుమార్, నాగురావు, అశోక్, శ్రీనివాస్, వెంకటరావు, నర్సింహులు, హరికృష్ణ ప్రభూజీ, కరాటే మాస్టర్లు తిమ్మప్ప, అశోక్, అధిక సంఖ్యలో కరాటే విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** మండలంలో నిరుపేదలకు అన్ని అర్హతలు ఉన్న వారికే ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని బిసి జాగృతి మండల అధ్యక్షుడు గొడుగు నరసింహులు డిమాండ్ చేశారు. సోమవారం మండలవిద్యా వనరుల కేంద్రం ఆవరణలో బిసి జాగృతి ముఖ్యనాయకుల తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అధిక భాగం అనర్హులకే అవకాశం కల్పించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కమిటీ పర్యవేక్షణలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తించేలా చూడాలని కోరారు. ప్రస్తుతం ప్రకటించిన లబ్ధిదారుల జాబితాలో ఎక్కువ మంది అనర్హులే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు, అధికార పార్టీ నాయకులు ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్,మండలకార్యదర్శి రఘు నాయకులు చెన్నయ్య, రాములు, వెంకటేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి గెలుపు కోసం పని చేయండి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** చిన్న చింతకుంట మండల కేంద్రంలోని విక్టర్ స్కూల్ ఆవరణ లో బిజెపి మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా మహబూబ్నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి . పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కాబట్టి కార్యకర్తలు నాయకులు సమిష్టిగా పనిచేసే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపికి అధిక మెజారిటీ వచ్చే విధంగా పనిచేయాలి అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక హామీని కూడా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కూడా అమలు చేయని హామీలను ప్రశ్నించట్లేదు. ప్రశ్నిస్తున్నది బిజెపి పార్టీ మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నంబిరాజు మండల అధ్యక్షులు దశరథ్ అసెంబ్లీ కన్వీనర్ రమేష్, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు గుబ్బా శ్రీను,వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్, హరినాథ్ జీ,నరసింహ,బాలస్వామి నరేందర్. రాము ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల పంపిని కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం. అనేకార్యక్రమంను ప్రారంభించడం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వరి విత్తనాలు ఆర్ ఎన్ ఆర్, (15048 రకం), అధిక దిగుబడి కోసం అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ, ఆర్ ఆర్ ఏ ఆర్ ఎస్ పాల్యం నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం శంకర్ మరియు డాక్టర్ ఏ శంకర్ మండల వ్యవసాయ అధికారులతో కలిసి గద్వాల నియోజకవర్గనికి చెందిన పలువురు రైతులకు 10 కేజీల వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, నాయకులు రమేష్ నాయడు, కురుమన్న, అబ్దుల్ మోబిన్ వ్యవసాయ శాఖ అధికారులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పిల్లలకు రాయితీతో కూడిన విద్యను అందించాలి

## - ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపల్ కరెస్పాండంట్ లకు ఉత్తర్వులు జారీ చేసిన డీఈఓ ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** అక్రిటిడేషన్ కలిగిన జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ పాఠశాల లో ఒకరికి ఉచితం మరొకరికి 50 శాతం రాయితీ ఇవ్వాలని మే 26న మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఆధ్వర్యంలో డీఈఓ ను కలిసి విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన డీఈఓ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా సోమవారం ప్రైవేట్ పాఠశాలలను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు..త్వరలోనే ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం తో సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్ట్ పిల్లలకు రాయితీతో కూడిన ఫీజు ఇవ్వాలని ఆదేశాలిసా_్తమని స్పష్టం చేశారు. అన్ని పాఠశాలలు ఈ ఆదేశాలు పాటించాల న్నారు. ఇందుకు డీఈఓ కు ప్రెస్ క్లబ్ కార్యవర్గం ధన్యవాదములు తెలిపారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర చారీ మాట్లాడుతూ ,ప్రెస్ క్లబ్ విన్నపం మేరకు డిఈఓ జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు.అన్ని పాఠశాలలు ఫీ రాయితీ ఇవ్వాలని కోరారు.జారీ చేసిన ఉత్తర్వు కాపీతో పాటు తమ పిల్లలు ఏ పాఠశాలలో చదువుతున్నారో ఆ వివరాలు.అక్రిటిడేషన్ నెంబర్ వంటి వివరాలతో డీఈఓ కార్యాలయం నుంచి మరో లెటర్ తీసుకుని సంబంధిత పాఠశాలలో సబ్మిట్ చేయాలన్నారు.ప్రైవేట్ కాలేజీ లలోనూ జర్నలిస్ట్ పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని డీ ఐ ఈ ఓ ను కలుస్తామన్నారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర చారీ,జనరల్ సెక్రటరీ నరేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు చింతకాయల వెంకటేష్.,జాయింట్ సెక్రటరీ సతీష్ కుమార్,ఈసి సభ్యులు రవికుమార్,రమణ,రామకొండ,సీనియర్ జర్నలిస్ట్ లు రవీందర్ రెడ్డి,కిషోర్ కుమార్,వెంకటేశ్వర్ రావు,జమాల్ పూర్ నాగరాజు,బందగీ గోపి,తదితరులు పాల్గొన్నారు.

## స్వంత ఇంటికల నిజం కాబోతుంది : 9వార్డ్ కౌన్సిలర్ చైతన్య చౌహాన్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో పేదల సొంత ఇంటి కల నిజం కాబోతుందని 9 వ వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహన్ అన్నారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు 9 వార్డు పరిధిలోని నక్కలబండ తండలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సోమవారం మార్కింగ్ చేసి పనులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చైతన్య చౌహాన్ మాట్లాడుతూపేదల సొంత ఇంటి కల గత ప్రభుత్వ ఆలయంలో కలగానే మిగిలిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిజం కాబోతుందని అన్నారు. స్థానిక గిరిజనులు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి ఎన్నో అర్జీలు పెట్టుకున్న లాభం లేకపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలోనే ప్రొసీడింగ్ ఇవ్వడంతో పాటు ఆర్థిక సహాయం అందజేసి తమకలను నిజం చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. స్థానిక కౌన్సిలర్ చైతన్య చౌహాన్ కు, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జగన్ , శివ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నీలవేణి, వెంకటేష్, నెహ్రూ, గోపాల్, గోవింద్, రఘు, కిషన్, శంకర్ వెంకటేష్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం : మండల విద్యాధికారి పాపిశెట్టి మురళీకృష్ణ



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోనీ లాల్ కోట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదేవిధంగా మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి పాపిశెట్టి మురళీకృష్ణ జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నుండి బడిబాట కార్యక్రమాలు ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని తెలిపారు ప్రభుత్వం విద్యార్థుల కోసం ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత నోటు పుస్తకాలు ఉచిత దుస్తులు కంప్యూటర్ ల్యాబ్లు, గురుకుల విద్యాలయాలు విద్యార్థులకు ఉపకార వేతనాలు మరియు పాఠశాలలోమౌలిక సదుపాయాలు ఇలాఎన్నో రకాలుగా పేద పిల్లల విద్యాభివృద్ధికి కృషి సల్పుతోందని వాటిని వినియోగించుకొని తెలంగాణ విద్యాభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరారు. లాల్కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించమని ఆయన తెలిపారు. లాల్ కోట పల్లమర్రి గ్రామ స్పెషల్ ఆఫీసర్ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి , రాజు ,సిఆర్పిలు జయసింహ, ప్రవీణ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాడాలి

### - టి .సాగర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు రైస్ మిల్ అసోసియేషన్ బిల్డింగ్ ఫంక్షన్ హాల్ లో సోమవారం రెండవ రోజు ప్రారంభమయ్యాయి.ఈ సమావేశాలకు ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి టి సాగర్ హాజరై రెండవ రోజు జాతీయ ఉద్యమ చరిత్ర క్లాసు బోధించారు. దేశ సమైక్య స్ఫూర్తితో విద్యార్థులు విద్యారంగంలో వస్తున్న సమస్యలపై పోరాడాలని సూచించారు, దేశంలో స్వతంత్ర ఉద్యమ సంగ్రామంలో అనేకమంది అసువులు బాసి దేశానికి స్వతంత్రం వచ్చిన విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. దేశ స్వతంత్రం కోసం భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్ ఉరి కంబానీ సైతం లెక్కచేయకుండా అనేక విప్లవ పోరాటాలు నిర్వహించాలని గుర్తు చేశారు. విద్యార్థుల పోరాటం ఎక్కడ మొదలైన అక్కడి ప్రభుత్వాలు కూలిపోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్, పూజ, ప్రశాంత్, శ్రీకాంత్ వర్మ, జిల్లా కార్యదర్శి భరత్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్ నవ్య నందు రమేష్ నాయకులు జ్ఞాపిక, బాలకృష్ణ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు అన్యాయం తగదు : పాలమూరు అధ్యయన వేదిక

**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉద్యోగుల విరమణ వయస్సు పెంచి నిరుద్యోగులకు అన్యాయం చేయవద్దని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ ఏం రాఘవాచారి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వమే ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని ఉద్యోగుల పదవీ విరమణ వయసు మూడు సంవత్సరాలు పెంచి నిరుద్యోగులకు ద్రోహం చేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాగానే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, అన్ని ప్రభుత్వ శాఖలలో ,కార్పొరేట్ ల లో అన్ని రకాల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటామని చెప్పి పాలకులు మోసగించారని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు ఉద్యోగుల విరమణ వయసు పెంపును వ్యతిరేకిస్తూ నిరుద్యోగులకు అండగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

## సంజాపూర్ గ్రామాభివృద్ధికి కృషి
### - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** సంజాపూర్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సంజాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన 63 కె.వి ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు రాహుల్, మాజీ కౌన్సిలర్ గోరేటి శ్రీను, మహిళ నాయకురాలు రేష్మ, ఆంజనేయులు, లక్ష్మయ్య, హుస్సేన్, బాలయ్య, వెంకటేష్, సురేష్ తదితరులు ఉన్నారు.

## పారిశుద్ధ కార్మికులను సన్మానించిన మెంటే పల్లి రాములు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మెంటేపల్లి గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద జెండా ఆవిష్కరణ నిర్వహించారు. గ్రామం లో పారిశుద్ధ కార్మికులకు వాళ్ల శ్రమను కష్టాన్ని గ్రామాన్ని శుభ్రంగా క్లీన్ చేస్తున్న సందర్భంగా వాళ్లను అభినందించాలని వాళ్లు లేకపోతే ఊరు చెత్త చెదారం తోటి ఉంటుంది గనక చెత్తా చెదారం లేకుండా చేస్తున్నందున వాళ్లను గుర్తించి వారికి కార్మిక బట్టలు షీల్డు శాలువాలతో సన్మానించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మెంటేపల్లి రాములు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాగేంద్రం, హనుమంతు, సాయన్న, రాజు, అశోకు రెడ్డి, యుగంధర్ రెడ్డి, బారయ్య, నీలం రాములు, తిరుపతయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, అల్లి బాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలలో 5 మంది క్రీడాకారులకు పతకాలు



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని జింఖానా మైధానంలో నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ - 2025 పోటీలలో చిన్న చింతకుంట మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో చక్కటి ప్రతిభ కనబరిచి న 5 మంది పతకాలు సాధించారు. టి సుచిత్ర బ్రాడ్ జంప్ లో వెండి పతకం బాల్ త్రోలో కాంస్య పతకం డి. అర్జున్, బాల్ త్రోలోవెండి పతకం నరేష్ కిడ్స్ జావీలిన్ త్రోలోవెండి పతకం డి కురుమూర్తి షాట్ పుట్ లో కాంస్య పతకలు సాధించారు. గ్రామ పేరును రాష్ట్ర స్థాయిలో నిలిపిన క్రీడాకారులు టి .సుచిత్ర, డి. అర్జున్, నరేష్, డి. కురుమూర్తి ని అథ్లెటిక్స్ శిక్షకుడు డి. నవీన్, మినీ ఇండోర్ స్టేడియం జూనియర్ అసిస్టెంట్ జి. నరేష్, గ్రామ మాజీ సర్పంచ్ రఘువర్ధను గౌడ్, క్రీడాకారుల తల్లితండ్రులు, గ్రామస్థులు, యువకులు, పలువురు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తు లో మరిన్నిపతకాలను సాధించి రాష్టానికి, ఇటు దేశానికి మంచి పేరు తీసుకరావాలిని అల్లీపూర్ గ్రామ ప్రజలు కోరారు.



### పాతపల్లిలో గ్రామ విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో
# విద్యార్థులకు జ్ఞాన ప్రతీక అవార్డు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పాతపల్లి గ్రామంలో గ్రామ విద్య పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో మంచి మార్కులు సాధించిన పదవ తరగతి ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వివిధ ఎంట్రన్స్ ల ద్వారా సీట్లు పొందిన విద్యార్థులకు జ్ఞాన ప్రతీక అవార్డు అందజేయడం జరిగింది. టి. జి ఈసెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ సి ఎస్ ఈ బ్రాంచ్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కె.శ్రీకాంత్ టిజి సి పి గెట్ ద్వారా కాకతీయ యూనివర్సిటీలో ఎకనామిక్స్ విభాగంలో సీటు సాధించిన బి. బాలకృష్ణ పదవ తరగతిలో వై.చంద్రకళ 555/600, ఎపి. లావణ్య 486/600, అనిత 483/600, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో డి.జోగేష్( 458/470) టి.సుజాత(456/470) జి. అనూష(437/500) ఎస్.అక్షిత( 466/500). బి పార్వతమ్మ (439/500), ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో వి. స్వప్న (846/1000), యం.శివ (763/1000), టి.అఖిల (709/1000), తగ్గ అప్ వార్ నేషనల్ ప్లేయర్ అనూష విద్యార్థులకు గ్రామంలో గ్రామ అధికారులు పంచాయతీ సెక్యూరిటీ, మాజీ సర్పంచ్‌లు మాజీ వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు యువకులు గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించి అనంతరం సన్మాన సత్కారాలతో జ్ఞాన ప్రతీక అవార్డులను అందించారు అలాగే గ్రామ జ్ఞాన పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది అధ్యక్షుడిగ ఖుజురాత్ అలీ ప్రధాన కార్యదర్శిజి. నవీన్ కుమార్ గౌడ్ తో పాటు 30 మంది ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గ్రామ అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రు పాల్గొన్నారు.

## నేటి నుంచి భూ భారతి సధస్సులు, తహసీల్దార్ లక్ష్మిదేవి





**రేవల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూభారతి చట్టం పై అవగాహనా సదస్సు లు నేటి (మంగళవారం) నుంచి మండల పరిధిలో ప్రారంభమావుతాయని తహసీల్దార్ లక్ష్మి దేవి సోమవారం తెలిపారు. తహసీల్దార్ లక్ష్మి దేవి మాట్లాడుతూ నేడు, రేపు, కేశంపేట గ్రామంలో, ఈనెల 5,6,9 వ,తేదీలలో మండల కేంద్రం రేవల్లిలో, 10,11,12వ, తేదీలలో తల్పనూర్ గ్రామంలో, 13వ తేది నా కొంకాలపల్లి గ్రామంలో, 16,17,18వ తేదీలాలో నాగపూర్ గ్రామంలో,19 తేదీన శానయిపల్లి గ్రామంలో, చివరగా 20 తేదీన బండారయిపాకుల గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఆయా గ్రామాలలో ఉన్న రైతులు తమ వ్యవసాయ భూముల గురించి ఏమైనా సమస్యలు భూముల రిజిస్ట్రేషన్, నిషేధిత భూములు, సాదా బైనామాలు, వారసత్వ భూములు, ఆర్వోఆర్ మార్పులు చేర్పులు, ఓఆర్సీ వంటి సేవలపై రైతులకు అవగాహన కల్పించనున్నారని, వీటికి భూభారతి చట్టం ద్వారా సునయసంగా పరిస్కారం దొరుకుతుందని చెప్పారు.రైతు లకు ఎమన్నా భూ సమస్యలు ఈ అవగాహనా సదస్సు కార్యక్రమం లొని అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని సత్వరం పరిష్కరించే విధంగా చూస్తామని. ఇంకా ఏమైనా పరిస్కారం కొందరక పోతే పై అధికారులు ఆర్‌డిఒ కార్యాలయం నివేదిస్తామని చెప్పారు. కనుక ఈ అవకాశం ను మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ లక్ష్మిదేవి చెప్పారు.

## జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో సత్తా చాటిన అంబటిపల్లి విద్యార్థి
### - సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కావాలన్నదే లక్ష్యం - జంబుల ప్రణవ్ రెడ్డి (1547 ర్యాంక్)



**లింగాల, మేజర్‌న్యూస్:** దేశంలో ఉన్న 23 ఐఐటీల్లో బీటెక్ బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (బీఎస్) ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఫోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్- 2025 ఫలితాలలో నల్లమల వాసి ప్రతిభ కనపరిచారు. ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జేఈఈ ఫలితాలు సోమవారం విడుదల కాగా మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటరెడ్డి మనుమడు ప్రణవ్ రెడ్డి సత్తా చాటుతూ ఓపెన్ క్యాటగిరిలో 1547వ ర్యాంకు సాధించాడు. జంబుల జగన్ మోహన్ రెడ్డి అన్నపూర్ణ దంపతుల కుమారుడైన ప్రణవ్ రెడ్డి ఏడవ తరగతి వరకు కొల్లాపూర్ లో చదివాడు. ఎనిమిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు హైదరాబాదులో విద్యాభ్యాసం చేశాడు. మే 18న నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ 2025 పరీక్ష నిర్వహించగా ఈ ఫలితాల ఆధారంగా ఐఐటీల్లో అడ్మిషన్లు పొందనున్నారు. ఫలితాలలో ప్రతిభ కనబరుచుతూ ప్రణవ్ రెడ్డి మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల అతని చిన్నాన్న సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలను పంచి సంబరాలు చేసుకున్నారు. జూన్ 3(నేడు) సాయంత్రం ఐదు గంటల నుండి ఆరు విడతల్లో కౌన్సిలింగ్ జరగనుందని తనకు మంచి కళాశాలలో అడ్మిషన్ వస్తుందని ప్రణవ్ రెడ్డి తెలిపారు. కంప్యూటర్ సైన్స్ చేసి భవిష్యత్తులో సాఫ్ట్ వెర్ ఇంజనీర్ కావాలన్నదే లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం లెక్చరర్ల సూచనలు పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా మెరుగైన ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో ప్రతిభావంతుడు ప్రణవ్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు.

## బెస్ట్ ప్రాక్టీసెస్ పాఠశాలగా ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాల ఎంపిక



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** తెలంగాణ ఎస్సీఈఆర్టీ వారు బెస్ట్ ప్రాక్టీసెస్ పాఠశాల ఎంపిక కోసం గత నెలలో ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి మొత్తం 78 పాఠశాల వారు దరఖాస్తు చేసుకున్నారు, నాగర్కర్నూల్ జిల్లా కమిటీ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నేతృత్వంలో కమిటీ జిల్లాలలో మొత్తం మూడు పాఠశాలను ప్రాక్టీస్ పాఠశాలలుగా ఎంపిక చేసి ఎస్సీఈఆర్టీ వారికి పంపించడం జరిగింది. ఈ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను మరియు పాఠశాల అభివృద్ధిని విద్యార్థులు పోటీ పరీక్షల్లో సాధించిన ఫలితాలను పరిశీలించి ఎస్సీఈఆర్టీ వారు ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేశారు. హైదరాబాదులో జరిగే ఎంఈఓల సమావేశంలో పాఠశాల నుండి ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్ పాఠశాల అభివృద్ధి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. పాఠశాల ప్రథమ స్థానంలో రావడానికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీతలను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, అకాడమీ మానిటరింగ్ అధికారి షాప్రుద్దీన్ మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలకు పాఠ్యపుస్తకాలు పంపిణి



**రేవల్లి మెజార్ న్యూస్ :** మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాల లకు సోమవారం పాఠ్యపుస్తకాలను ఏంఇఒ బాల్ రెడ్డి పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏంఇఒ బాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లొ చదుకునే విదర్థులందరు చదువుకోవడానికి 2025-26 సంవత్సరానికి ప్రభుత్వం పంపిణి చేసే ఉచిత పాఠ్యపుస్తకాలను ఆయా గ్రామాలలో ఉన్న 14 ప్రభుత్వ పాఠశాలలొ చదివే సుమారు 1300 విద్యార్థులకు అందజేయడానికి పుస్తకాలను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది అని తెలిపారు.

## తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించిన ఎమ్మెల్యే

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రజా పనుల పాలనలో తెలంగాణ కలలు సహకారం చేసుకుందామని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరుల త్యాగాలు మరువలేనివని వారి సాధన కోసం పునరాంకితమవు దామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు జోహార్ అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ మరియు తాసిల్దార్ ఆఫీస్ ఎంపీడీవో ,ఆర్డీవో కార్యాలయం ,మున్సిపాలిటీ కార్యాలయం వ్యవసాయ మార్కెట్ మరియు పాలశీత లీకరణ కేంద్రం, విజయ డైరీ కేంద్రాలలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ విభాగాల చైర్మన్లు, మహిళలు, ప్రజలు అధికారులు పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి : ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అమరుల త్యాగాలు మరువలేనివని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పూలమాలు వేసి నివాళులర్పించారు, తెలంగాణ సాధనలో అమరులైన వారిని స్మరించుకున్నారు, అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మహమ్మద్ షేక్, కల్వకుర్తి కోర్టు ఆవరణలో న్యాయమూర్తి కావ్య, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీను నాయక్, తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఇబ్రహీం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్రాము లు, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ ఉమా మనీల సంజీవ్ కుమార్, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు జిల్లెల్ల రాములు, జగన్, భూపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, గోరటి శ్రీను, ఎజాస్, రవీందర్, రాహుల్, వెంకటయ్య గౌడ్, రేష్మా బేగం, మసూద్, శ్రీకాంత్, రామరాజు, చిన్న, దామోదర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, బాలరాజు, సురేందర్ రెడ్డి, హనుమ నాయక్, రమకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పాండురంగారెడ్డి, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆరిఫ్, జంగయ్య, శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.












## రాజ్యాంగఫలమే ప్రత్యేక తెలంగాణ ఎమ్మెల్యే జనంపల్లి

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగఫలమే నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం అని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. 11వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సిగ్నల్ గడ్డపై గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, శ్రీకాంతాచారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ప్రముఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమం - డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చారని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతమైన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ పరిస్థితి బాగా లేక పోతుందన్న విషయం తెలిసినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత సోనియా గాంధీ కే దక్కుతుందని అన్నారు. 2014 నుంచి 2023 డిసెంబర్ వరకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణలో ఆర్థిక విధ్వంసం జరిగిందని ఆరోపించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సీనియర్ నేత ఎన్ పి. వెంకటేష్., మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, నాయకులు సిరాజ్ ఖాద్రీ, సయ్యం, అజ్మత్ అలీ, ఫయాజ్, అవేజ్, పీర్ సాదిక్, నాగరాజు, గులాం జహీర్, ఫైసల్, జగదీష్, అంజద్ పాల్గొన్నారు.

## సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగము కాని వద్దు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**మక్తల్ మేజర్ న్యూస్ :** ఎందరో బలిదానాలు కేసీఆర్ పోరాటం ద్వారా సాధించుకున్న రాష్ట్రాన్ని ఆగం కాని వద్దని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా, యాదవ్ నగర్ చౌరస్తాలో జాతీయ జెండా, బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వంది అని అనివర్గాల ప్రజల సంక్షేమం కోసం పదేండ్లు కేసీఆర్ కృషి చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొచ్చి అనివర్గాల ప్రజల ఆశలపై నీళ్లు చల్లడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు నెరవేర్చలేదని ఇప్పటికైనా తెలంగాణ వాదులు అందరూ ఏకమై ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అమరవీరుల ఆశయాలను ఒక బిఆర్ఎస్ పార్టీ మాత్రమే నెరవేరుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకుంటాం : ఎమ్మెల్యే వాకిటి

**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో భాగంగా ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం, మార్కెట్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయాల్లో అవతరణ వేడుకలు ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్, ఒకటో వార్డ్ వినాయక్ నగర్లలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభంలో భాగంగా భూమి పూజలో పాల్గొన్నారు. వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు సబ్సిడీ కింద విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఆయా కార్యక్రమాలలో అధికారులు ఆ పార్టీల నేతలు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో జిల్లా పయనం - తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి

**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిలుగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ %డ% ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు .అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎ.పి.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదకొండేళ్లు పూర్తయిన రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.స్వరాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన నడిగడ్డ వాస్తవ్యులు పాస్యం సర్వ రెడ్డి,కొట్టం వేణుగోపాల్ గార్లతో పాటు తొలి దశ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరులందరికీ ఘన నివాళులు అర్పించారు.వారి త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వికసిస్తూ దేశ దృష్టిని ఆకర్షించుతోందని గర్వంగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా అమరుల కుటుంబాలు, ఉద్యమకారులు,స్వరాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రణామాలు తెలిపారు. అంతకు ముందు స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపానికి మరియు జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద గల 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన పాస్యం సర్వ రెడ్డి, కొట్టం వేణుగోపాల్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఆర్డిఓ అలివేలు, గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలులో ఎమ్మెల్యే

**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా జాతీయ జెండా ఎగరవేశారు , ప్రొఫెసర్ జయశంకర్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల నివాళు లర్పించిన జరిగినది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ 11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది ముఖ్యంగా రాష్ట్రంలో వారి అత్యధికంగా వరి పంటను అలాగే రిజర్వాయర్లు కూడా అభివృద్ధి చెందడం జరుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేసే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని రైతులు హాజరు కావాలి : తాసిల్దార్ సింధుజ



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఈ రోజు నుంచి ప్రారంభంగానున్న భూభారతి రెవెన్యూ సదస్సులు, ధన్వాడ మండలంలోని అన్ని గ్రామాలలో 3 తేదీ నుంచి 19వ తేదీ వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ సింధుజ తెలియజేశారు. తేది 03 న కాంసనపల్లి, తేది 04 న పాతపల్లి, తేదీ 05 న గునుముక్ల, తేది 06 న ఎమ్మెనోనిపల్లి, తేది 09 మరియు 10 తేది లో ధన్వాడ, తేదీ 11 న మందిపల్లి, తేది 12 మరియు 13 తేది న కిష్టాపూర్, తేది 16 మరియు 17 తేదీన గోటూరు, తేది 18 మరియు 19 తేది న కొండాపూర్ సదస్సు ఉంటుందని తాసిల్దార్ సింధుజ ఆర్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## బడిబాట కరపత్రం ఆవిష్కరణ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సిలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ సమక్షంలో అఖిల పక్ష నాయకుల ఆధ్వర్యంలో సోమవారం బాడిబాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో అనుభవజ్ఞుల ఉపాధ్యాయులతో పాటు ఏఐ ల్యాబ్ కంప్యూటర్ ఆధారిత బోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం సర్కార్ బడి బలోపేతానికి అనేక చర్యలు చేపట్టి మౌలిక వసతులు కల్పించిందని, ముఖ్యంగా విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం ,ఉచిత యూనిఫామ్, ఉచిత పుస్తకాలు అందించి, ఆంగ్లంలో జాలి ఫోనిక్స్ , స్మార్ట్ టీవీ డిజిటల్ ద్వారా సామర్థ్యాలు, నైపుణ్యాలు పెంపొందించే నూతన విద్యా ప్రమాణాలతో బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు, విద్యార్థులు ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడగల యంగ్ అరేటర్స్ క్లబ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడిడు పిల్లలను సర్కార్ పాఠశాలలోనే చేర్పించాలని సర్కార్ బడిలోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ అరుణ, పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్, ఉపాధ్యాయుల నరేందర్, అఖిలపక్ష నాయకులు నల్లే నర్సప్ప, పల్లె సురేష్, అంజనేయులు, సుదర్శన్,బన్నప్ప,అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సేంద్రియ సాగు పై అవగాహన సదస్సు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వాటర్షెడ్ సంస్థ వారు రైతు వేదికలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల కలిగే లాభాలు మరియు సేంద్రియ సాగు చేసే విధానం అదేవిధంగా ప్రస్తుత వానకాలం పంటల యాజమాన్య పద్ధతుల గురించి దామరగిద్ద మండల ఏవో మనించందర్ వివరించడం జరిగింది. తక్కువ ఖర్చుతో రైతులు జీవామృతం, నీమాస్త్రం,పలు రకాల కషాయాలు,వాటి తయారీ గురించి వివరంచడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేస్తూ పశుపోషణ చేస్తూ భూసారం పెంచి నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మంచి దిగుబడులు సాధించవచ్చు అని రైతులు తమ అనుభవాలు తెలిపారు. ఈ సందర్భంగా వాటర్ షెడ్ సంస్థ సభ్యులు వరదన్న,రైతులకు విత్తన శుద్ధి కి కావాల్సిన ట్రైకోడెర్మా వీరిడే, సూడమోనస్ అందుబాటులో ఉన్నాయని ప్రతి రైతు విత్తన శుద్ధి చేయాలని రైతులకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ అజయ్, వాటర్షెడ్ సంస్థ సభ్యులు వరదన్న, ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి లోకుర్తి, మల్రెడ్డిపల్లి ఉల్లిగుండం రైతులు పాల్గొనడం జరిగింది.

## భు సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**గుండుమాల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలతో భూ సమస్యల పరిష్కారాల కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు మండల తహశీల్దార్ భాస్కర్ స్వామి తెలిపారు ఈ నెల 3 వ తేదీ నుండి 16 వ తేదీ వరకు ఈ సదస్సులు ఉంటాయని వారు తెలిపారు గ్రామాల వారిగా వివరాలు : 03-06-2025 అప్పాయిపల్లి, 04-06-2025 బోగారం, 05-06-2025 గుండుమాల్, 06-06-2025 సారంగరావుపల్లి, 07-06-2025 భక్తిమల్ల, 08-06-2025 ముదిరెడ్డిపల్లి, 09-06-2025 భక్తిమల్ల, 10-06-2025 ముదిరెడ్డిపల్లి, 11-06-2025 అమ్లికుంట, 12-06-2025 భలబద్రాయపల్లి, 13-06-2025 వీరారం, 14-06-2025 కొమ్మూర్ గ్రామాలలో ఈ సదస్సులు ఉంటాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పంప్ హౌస్ నుండి నీటిని విడుదల చేసిన ఇద్దరు ఎమ్మెల్యేలు....

### - ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి....





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని రాంపూర్ గేట్ లంకాల గ్రామ శివారులో ఉన్న కోయిల్ సాగర్ పేజ్ -1 పంపు హౌజ్ నుండి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ మధుసూదన్ రెడ్డి చేతుల మీదగా నీటిని విడుదల చేయడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదోడికి గూడు సమకూర్చాలని దృఢ సంకల్పంతో మొదలుపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా సోమవారం రోజు నర్వ మండల కేంద్రంలోని నాగిరెడ్డి పల్లి, బెకర్ పల్లి గ్రామలలో నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, నూతనంగా మంజూరు చేయబడిన ఇందిరమ్మ ఇండ్ల ధ్రువపత్రాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు పైసలు కూడా లబ్ధిదారులు ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడికి గాని,మధ్య దళారులకి గాని ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. ఇది పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని,ఇప్పటి వరకు పేదలకు ఇళ్లను ఇప్పటి వరకు ఇచ్చింది ఏ పార్టీ అయినా ఉంది అంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. అప్పటికైనా ఇప్పటికైనా పేదోడికి అండదండగా ఉండే పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చిన్నయ్య సాగర్, మండల ఉపాధ్యక్షులు శరణప్ప, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, మండల జనరల్ సెక్రటరీ వివేకవర్ధన్ రెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాగిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు చంద్రశేఖర్, బెకర్పల్లి గ్రామ అధ్యక్షులు బాయ్య వెంకటయ్య, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, యాంకి రాము, బోయపాటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల కల నెరవేరేది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం : ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** పేదింటి వారి కల నెరవేరేది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం మీనిగొనిపల్లి గ్రామంలో పూర్తయిన ఇందిరమ్మఆ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. హాజీరై రిబ్బన్ కటింగ్ చేసి నూతన గృహప్రవేశ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు విజయమ్మ ఇంట్లో అధికారులతో కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా .ఎమ్మెల్యే మీడియాతో. మాట్లాడుతూ. పేదోడి ఇంటిని సహకారం చేయాలని సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందన్నారు.ఈ ఒక్క మినిగోనిపల్లి గ్రామంలో 82 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరు అయినా 3500 ఇందిరమ్మ ఇండ్లకు సోమవారం నాడు ప్రొసీడింగ్ కాపీలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన 15 నెలల లోనే ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. పేదింటి వారి కల నెరవేరిది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వారు అన్నారు.ఈ కార్యక్రమములో.మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి. దేవరకద్ర మండల తాసిల్దార్. కృష్ణయ్య .ఎంపీడీవో శ్రీనివాసరావు .ఈఓపి ఆడి. లక్ష్మీ నరసింహులు .బాల్ రెడ్డి .ఎస్ సురేందర్ రెడ్డి. గోవన్పల్లి శ్రీకాంత్ రెడ్డి .కుమ్మరి రాంబాబు రామ్ రెడ్డి. మినుగొనిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు.పురుషోత్తం రెడ్డి. నరేందర్ రెడ్డి.కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి మల్లు రవి పై అధిష్టానం కి ఫిర్యాదు చేస్తాం.



**గద్వాల మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలో పర్యటించిన నాగర్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అలంపూర్ బి ఆర్ ఎస్ శాసనసభ్యులు విజేయుడును వెంట పెట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతిసేలా వ్యవహరించడం చాలా బాధాకరం. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీనియర్ నాయకులు గా గుర్తించి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు అప్పగిస్తే, నిన్ననే బాధ్యతలు స్వికరించి ఈరోజే క్రమశిక్షణ తప్పి జిల్లాలో బి ఆర్ ఎస్ నాయకులను ప్రోత్సహిస్తూ తిరగడం ఏంటని, అలాగే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓటమి కి బి ఆర్ ఎస్ నాయకులు చేసిన కుట్రలకు జిల్లా లో కాంగ్రెస్ ఓటమి తో కాంగ్రెస్ కార్యకర్తలు కుంగి పోయారు అని, మన నాయకుల ఓటమికి కారణమైన నాయకులతో ములకత్ కావడం ఏంటని అలా కలవడం వల్ల కార్యకర్తల్లో పార్టీ పై విశ్వాసం దెబ్బతింటుంది అని అన్నారు. కొంతమంది బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్న నాయకులు కాంట్రాక్ట్ లు చేసి బిల్లులు రాకపోతే 10% కమిషన్ తీసుకోని కోట్ల రూపాయల బిల్లులు చేయించిన నాయకుడు మల్లు రవి దానికి సంబందించిన అన్ని ఆధారాలు ఉన్నాయిఅని దీనిపై కూడా అధిష్టానం కు పిర్యాదు చేస్తాము అని. ఎన్నికల సమయం లో అహర్నిశలు, కష్టపడి పార్టీ కి అభ్యర్థి కి పనిచేస్తే పక్క పార్టీ నాయకులను ప్రోత్సహిస్తాం, నెత్తినపెట్టుకొని ఊరేగుతాం, కార్యకర్తల అగ్రహానికి గురికాక తప్పదు, హెచ్చరిక చేస్తున్నాం అని. తొందర్లోనే అధిష్టానం కి ఎంపి పై ఫిర్యాదు చేస్తామన్నారు.

## నేటి నుంచి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు మండల తాసిల్దార్ బి నరేందర్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండలంలో తెలంగాణ ప్రవేశపెట్టినటువంటి భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నేటి నుంచి 19 తారీకు వరకు రెవిన్యూ సమస్యలను ధరూర్ మండల తాసిల్దార్ బి నరేందర్ తెలిపారు. ఆయా గ్రామ ప్రజలు రైతులు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదస్సులో పాల్గొని సాదా, బైనామా, పట్టా, లవని పట్టా, సిలింగ్, పోడు భూములు వివిధ భూ సమస్యల పరిష్కారానికి అర్జీదారుల నుండి ఆధార్ కార్డు ఓల్డ్ పాస్బుక్ కొత్త పాస్బుక్ జిరాక్స్ ను దరఖాస్తుదారుల నుండి స్వీకరించ బడును. రెవెన్యూ సదస్సులో రైతులకు అవగాహన కల్పించేందుకు పలు సలహాలపై రెవెన్యూ హెల్ప్ డిస్క్ ఏర్పాటు తెలిపారు. సదస్సులో దరఖాస్తు ఫారాలు ఉచితంగా దరఖాస్తుదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు రెవెన్యూ అధికారులకు దరఖాస్తుదారులు మీ దగ్గర ఉన్న పత్రాలను జిరాక్స్ రూపంలో అందించాలని కోరారు ఇట్టి విషయాన్ని మండల ప్రజలు గమనించి సద్వినియోగం చేసుకోగలరని తాసిల్దార్ పేర్కొన్నారు రెవెన్యూ సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి రెవెన్యూ సదస్సుల గ్రామాల వారీగా కింద తేదీల్లో నిర్వహించబడును.3 వ తేదీన, మన్నపురం , నీలహళ్లి , 4 వ తేదీన దోర్నాల, మీర్జాపురం, 5 తేదీన అల్వలపాడు ,నెట్టెంపాడ్ 6 వ తేదీన కోతులగిద్ద, నాగర్ దొడ్డి, 9 వ తేదీన మార్లబీడు, గార్లపాడు, 10 వ తేదీన ఉప్పేర్, 12 తేదీన చింత రేవుల, 13 తేదీన ర్యాలంపాడ్,జీరబండ, 16 వ తేదీన చెన్నెడ్డిపల్లి , ఎల్కోని పల్లి, 17 వ తేదీన జాంపల్లి, పెద్ద చింత రేవుల, 18 వ తేదీన ధరూర్, 19 వ తేదీన పార్చర్ల రెవెన్యూ గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించ బడును. మండల తాసిల్దారు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించాలి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రాజకీయ పార్టీల నాయకులందరూ సహకరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి కోరారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రాజకీయ నాయకులతో ఉపాధ్యాయ బృందం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ పాఠశాల ఆవరణలోని స్థలంలో ఓ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాలుగు గదులను నిర్మించుటకు ముందుకు వచ్చారని తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ప్రోత్సాహంతో పాఠశాలలో గదులను నిర్మించుటకు ఓ ప్రైవేటు సంస్థ నిర్వాహకులు పాఠశాలకు సందర్శించి పరిశీలించి వెళ్లారని నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, నాయకులు మేరువ రాజు, అంజి, టిఆర్ఎస్ నాయకులు నర్సింలు గౌడ్, బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి జిఎస్ గోపి, అజయ్, సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్, శ్యాంసుందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి కే. రాజన్న, సామెల్, ఉపాధ్యాయులు అగ్రిప్ప, బండారి సునీత, వే ణాచారి, వైడూర్యమ్మ, అనురాధ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన పార్టీ కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ మండలంలోని మంతటి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చికొంద్ర కతాల్ నిన్న సాయంత్రం మంతటి చౌరస్తా దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతదేహాన్ని ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించి పోస్ట్ మార్టమ్ నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని కతాల్ మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కతాల్ ప్రమాదవశాత్తు మరణించడం చాలా బాధాకరమని ,వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్, ఏవో అనిల్



**లింగాల, మేజర్ న్యూస్:** ఫర్టిలైజర్స్, పెస్టి సైడ్ షాపు యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్, మండల వ్యవసాయ అనిల్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన లింగాలలో ఫర్టిలైజర్ షాపులను ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ ఏవో అనిల్ కలిసి తనిఖీ నిర్వహించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీడ్స్ అండ్ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ డీలర్లు తమ షాపులలో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కొన్న రైతులకు తప్పనిసరిగా రశీద్ ఇవ్వాలని, స్టాక్ రిజిస్టర్లలో స్టాక్ వివరాలను ప్రతిరోజు నమోదు చేయాలన్నారు. అందరికీ కనిపించే విధంగా బ్లాక్ బోర్డు పైన విత్తనాల రేట్లు స్టాక్ వివరాలను ప్రతిరోజు నమోదు చేయాలని అన్నారు. రైతులకు విత్తనాలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ఎక్స్పైర్ అయిన విత్తనాలు, నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు విక్రయించినట్లు సమాచారం ఉంటే వెంటనే వ్యవసాయ, పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష ఎస్సై మాధవరెడ్డి




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. సోమవారం ఎస్సై కలిపిన వివరాలు హాజరిగుడ గ్రామం, పేరూరు మండలం, నల్గొండ జిల్లాకు చెందిన షేక్ గౌస్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడగా కల్వకుర్తి న్యాయమూర్తి ముందు హాజరు పరచడం జరిగిందన్నారు, న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్షతోపాటు 100 రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎస్సై వెల్లడించారు, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## మృతుని కుటుంబంకు 10,000/- ఆర్థిక సహాయం.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ముదిరాజ్ కాలనీకి చెందిన ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబం ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు మానవత్వం తో శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవింద్ ఆధ్వర్యంలో నిన్న ఆంజనేయులు దశ దినకర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శ్రీరంగాపూర్ కాంగ్రెస్ నేతలు అందరూ కలిసి 10,000/- ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందచేయడం జరిగింది. కాంగ్రెస్ నేతలకు ఆంజనేయులు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మాజీ జడ్పీటీసీ ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచంద్రయ్య,శ్రీ రంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు విష్ణు, శ్రీరంగాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కుమ్మరి గోవింద్, పట్టణ ఉపాధ్యక్షులు రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసులు శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సోప్పరి రమేష్,కాంగ్రెస్ నాయకులు బి కురుమయ్య, కుమ్మరి తిరుపతయ్య, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ వయస్సు పెంపు ఆలోచన విరమించుకోవాలి :డిటిఎఫ్

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచాలని ఆలోచనలు ప్రభుత్వ వెంటనే విరమించుకోవాలని డీ టి ఎఫ్ (డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్) రాష్ట్ర కౌన్సిలర్లు వామన్ కుమార్, గోవర్ధన్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆర్థిక సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వమే 58 సంవత్సరాలు ఉన్న వయోపరిమితిని 61కి పెంచడంతో నిరుద్యోగ సమస్య తో ఎంతోమంది నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని ప్రకటనలో తెలిపారు. ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బకాయిలు నేటికీ ఇవ్వనందున తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పెండింగ్లో ఉన్న బకాయిలు,సరెండర్ లీవ్ ఎన్ క్యాష్ మెంట్, జిపిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ లు, జిపిఎఫ్ ఫైనల్ పేమెంట్లు, మెడికల్ బిల్లుల మంజూరి, లీవ్ శాలరీ బిల్లులు నేటికీ పెండింగ్లో నే ఉన్నాయని ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆర్థిక లాభాలు నెరవేరనందున పిల్లల పై చదువులు, వివాహాలు, ఆరోగ్య సమస్యలు, చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, రిటైర్మెంట్ పదవీకాలం పెంచే ఆలోచనలు వెంటనే విరమించుకోవాలని ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పదవి కాలం అయిపోయిన పంచాయతీ రసీదుల జారితో మోసం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** పదవి కాలం అయిపోయిన అధికారం చెలాయిస్తున్న సంఘటన మండల పరిధిలోని దేపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ రాపోలు యశోద భర్త రాపోలు దామోదర్ పదవీకాలం గత సంవత్సరం 2024, ఫిబ్రవరి2తో ముగిసింది. పశువులను విక్రయించు(ముంతకీలు చేయు దాఖలా)రసీదులను గ్రామపంచాయతీ అధికారులకు అప్పజెప్పకుండా ,ప్రస్తుతం అవసరమైన వారికి రసీదులను ఇస్తూ ప్రభుత్వాన్ని,ప్రజలను మోసం చేస్తున్నారని దేపల్లి పంచాయతీ కార్యదర్శి హసిబ్ మున్నావర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలో ఉన్న శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో చదువుకున్న టి హరిత, టి చందన పదవ తరగతి ఫలితాల్లో టాపర్గా నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే పర్నికా రెడ్డి సన్మానించి అభినందించారు. విద్యార్థులు చదువుకుంటేనే మోషధులు బంగారు భవిష్యత్తు ఉంటుందని విలే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ డి నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదయ్య కృష్ణయ్య, ఆశన్న గౌడ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలి అనుమానాస్పద మృతి పై కేసు నమోదు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలో అలివేలుమంగా (46) ఈమె దామరగిద్ద ప్రాథమిక పాఠశాల నందు ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తుంది ఈమె నిన్న ఆదివారం రోజు సాయంత్రం అందజాగా నాలుగు గంటల సమయంలో అపస్మారక స్థితిలో ఇంటిలో ఉన్నటువంటి గదిలో పడి ఉండగా ఆమె భర్త వెంకటేశ్వరరావు ఇతరుల సహాయంతో ఆమెను నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినారు. ఇట్టి విషయాన్ని ఆమె భర్త ఆమె తరుపు బంధువులకు తెలియజేయగా సోమవారం రోజు మృతురాలి అన్న అయినా మడుగు రమణ తన చెల్లెలి మరణం విషయంలో అనుమానం ఉన్నదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

## పెదాలకోసమే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** ఇల్లులేని నిజమైన నిరుపేదల కోసమే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తుందని జడ్చర్ల పదోవ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రాజు అన్నారు. సోమవారం పట్టణంలోని కుమ్మరి వాడలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాలతో నిరుపేదలకు ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇండ్లు మంజూరు ఆయన లబ్ధిదారులందరూ కూడా తమ సొంత ఇంటి కల నెరవేర్చుకునే విధంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఖాజా మొయినుద్దీన్, వార్డు ఆఫీసర్ శంకర్ పాల్గొని ఇల్లు నిర్మాణం కోసము మార్కౌట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## పోషమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ఎల్లారెడ్డి పల్లి గ్రామపంచాయతీ లోని నూతనంగా నిర్మించిన పో షమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలియజేశారు. అంతకుముందు గ్రామస్తులు, మహిళలు పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిమి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ నారాయణపేట అధ్యక్షులు సంగ నోని పల్లి యాదయ్య, రాము నాయక్ ,రవి నాయక్, విటల్ నాయక్ ,రామస్వామి, బండి నాగరాజు, రవి యాదవ్, వై రాజు గౌడ్, అఖిల్ నాయక్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి భూ భారతి గ్రామసభలు రైతులు సద్వినియోగం చేసుకోండి. తహసిల్దార్ కె ఎల్లన్న



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ఈనెల 19 వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే భూభారతి గ్రామసభలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కె ఎల్లన్న ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 2025 చట్టం భూభారతిలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో రైతుల భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### జాతీయ జెండా ఆవిష్కరించిన ఎస్ రాజేందర్ రెడ్డి కార్యకర్త కుటుంబానికి 2 లక్షల భీమా చెక్కు అందజేత....



నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని సింగారం చౌరస్తాలో బి. ఆర్. ఎస్. పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన వారిని, ఆత్మ బలిదానాలు చేసిన వారికి సంతాపం తెలిపి ఉద్యమకారులకు గుర్తు చేసుకున్నారు. తదుపరి నారాయణపేట జిల్లా కేంద్రం 14వార్డుకు చెందిన బి.ఆర్.యస్.పార్టీ కార్యకర్త యం. కృష్ణ ఇటీవల ప్రమాదశాత్తు మరణించినందున వారి భార్య మంజులకు 2 లక్షల భీమా చెక్కును అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
3 జూన్ 2025

## అమరుల త్యాగాలు వెలకట్టలేనివని, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** అత్యంత ఘనంగా జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, ఆహూతులను ఎంతగానో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి హాజరైయ్యారు. జిల్లా యంత్రాంగం తరుపున జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ లు పూల మొక్కలతో ఘన స్వాగతం పలికారు. పెరేడ్ మైదానంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ బహుమతులు, ప్రశంసా పత్రాన్ని ముఖ్యఅతిథి జి చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాళ్లను ముఖ్య అతిథి, ఎమ్మెల్యే, అధికారులు సందర్శించి అమలు చేస్తున్న పథకాల వివరాలను నిర్వహణతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ రామేశ్వర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రతినిధులు, ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అడ్డాకులలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్, గ్రామపంచాయతీ, బ్యాంకులు, పాఠశాలలు, సింగిల్ విండో కార్యాలయం, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాలను ఎగుర వేశారు. అదేవిధంగా బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ సార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి తెలంగాణ సాధనలో అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో శ్రీనివాస్ , సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## త్యాగాల తెలంగాణ ను అభివృద్ధి లో ముందుంచుదాం.




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో 11 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి.రాజేంద్రప్రసాద్ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్. జయశంకర్ సార్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాల అలంకరిస్తూ, ఎన్సిసి క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరిస్తూ, జాతీయ జెండాను ఎగరవేస్తూ అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది సంచలనం సృష్టించిన ఒక గొప్ప మహా ఘట్టం తోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఉన్న ప్రజలందరి ఆమోదంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి ప్రధాన భూమిక పోషించినటువంటి ప్రొఫెసర్ జయశంకర్ ను ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, కళాశాల కోఆర్డినేటర్ మధుసూదన్ శర్మ, పొలిటికల్ సైన్స్ విభాగధిపతి మద్దిలేటి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలమే తెలంగాణ : తహసిల్దార్ కే ఎల్లన్న



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** అమరుల త్యాగఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని తహసిల్దార్ కే ఎల్లన్న అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయల ఆవరణలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని గ్రామ సచివాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె ఎల్లన్న మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు ఏపిఎం విష్ణు చారి, వ్యవసాయ కార్యాలయంలో ఏవో రాజేష్ ఖన్నా ,పోలీస్ స్టేషన్ లో ఎస్సై రామ్ లాల్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శిరీష ,జడ్పి ఉన్నత పాఠశాలల్లో, ఎస్సి హాస్టల్ వార్డెన్ విజయకుమార్ బీసీ హాస్టల్ వార్డెన్ రాములు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఎస్ ఓ హేమలత జాతీయ జెండాలను ఎగరవేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై సకలజనుల పోరాటాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఆయా రాజకీయ రాజకీయ పక్షాల నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం కౌకుంట్ల మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అప్పంపల్లి. గ్రామంలో పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఆవిర్భావ జాతీయ జెండా కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి ఎంపిఓ అనిల్ కుమార్ హాజరై జాతీయ జెండా ను ఎగరవేశారు అదేవిధంగా ముచ్చింతల తిరుమలాపూర్ . దాసరి పల్లి గ్రామపంచాయతీ లలో పాఠశాలలో, సింగిల్ విండో కార్యాలయం, కార్యాలయంలో జాతీయ జెండాలను అధికారులు ఎగుర వేశారు పూలమాలలు వేసి తెలంగాణ సాధనలో అమరులైన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతి నిధులు నాయకులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ

**- నవాబుపేటలో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు**



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** సోమవారంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 11వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యమ పోరాటం, ధర్నాలు,రాస్తా రోకోలు, లాఠీ దెబ్బలు, రబ్బర్ తూటాలు, విద్యార్థుల, అమరుల బలి దానాలు గుర్తు చేసుకుంటూ, తెలంగాణ తల్లి, బాబాసాహెబ్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ ల చిత్రపటాలకు పూలమాల సమర్పించి, జండా వందనం గావించి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ కేంద్రంలో మార్కెట్ చైర్మన్ హరలింగం,ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో జయరాం నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాడెమోని నరసింహులు,స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విక్రమ్,ఎమ్మార్సులో ఎంఈఓ నాగ్యా నాయక్,రైతు వేదికలో ఏఈఓ ఆనంద్,గ్రంథాలయ కార్యాలయంలో లైబ్రేరియన్ వెంకటేష్,మండల మహిళా సమైక్య కేంద్రంలో అధ్యక్షులు అనిత,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రవణ్ కుమార్,కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ మాధవి,మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామచంద్రయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,డిసిసి జనరల్ సెక్రెటరీ బంగ్లా రవీందర్ రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్,జెకె ట్రస్ట్ అధ్యక్షులు నరసింహ చారి,మాజీ ఎంపీపీ అనంతయ్య, నవాబుపేట్ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు నీలకంఠ,ఎంపీఓ భద్రూ నాయక్,డిటి సువర్ణ,ఆర్ఐ రామాంజనేయులు, ఏపీవో జ్యోతి,ఏపిఎం జీవరత్నం,వివిధ పార్టీల నాయకులు, మహిళా సహకార సంఘం సభ్యులు ,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు యువకులు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ మద్దతుతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు...!

**భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్...**

**బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం...**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మద్దతుతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు అయిందనీ అమరుల త్యాగ ఫలితముగానే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ తెలిపారు. సోమవారం బాలానగర్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ప్రాణ త్యాగం చేసుకొన్నారనీ . ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసిందనీ . ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించగా... 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందనీ గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాటి శ్రీనివాస్ యాదవ్, వంగూరి యాదయ్య, పోలే లక్ష్మయ్య, పానుగంటి శ్రీశైలం, నరేష్ , శ్రీకాంత్ గొల్ల సందీప్ కుమార్, సబావత్ కుమార్ నాయక్ , మోహన్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి , శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, భరత సింహాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు, నాయకులు ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. మండల పరిషత్ సముదాయ కార్యాలయం ఎదుట జెడ్పి సీఈవో, ప్రత్యేక అధికారి జాతీయ జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ రాము, వ్యవసాయ కార్యాలయ ఎదుట ఏవో , ఆస్పత్రి ఎదుట డాక్టర్ రాఘవేందర్, వెలుగు కార్యాలయం ఎదుట మహిళా సమైక్య అధ్యక్షులు , పాఠశాలల వద్ద ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగరవేశారు. మరికల్ లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో, అధికారులు, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు, గ్రామ పెద్ద తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో ఘనంగా తెలంగాణ దినోత్సవం వేడుకలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆర్ రాము జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేస్తూ ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే భూభారతి రెవెన్యూ సదస్సును గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో జానంపేట లో 3 తేదీ, 4వ తేదీ వెంకటాపూర్, 5వ తేదీ నాగసానిపల్లి,6 వ తేదీన షేర్ పల్లి 7,8 వ తేదీ లో తాటిపాముల , 11,12 వ తేదీ కంబలాపురంలో, 13 వ తేదీ రోజు నాగరాల 1వ సెంటర్ నందు, 16 వ తేదీ న నాగరాల 2,3 వ సెంటర్లో గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. 17, 18 వ తేదీ నాడు శ్రీరంగాపురం మండలంలో రైతు వేదిక నందు రెవెన్యూ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలియజేయడం జరిగింది. రైతులు ఈ రెవెన్యూ సదస్సును సద్వినియోగపరచుకొని వారి యొక్క భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు చేసుకోవాలని రెవెన్యూ అధికారి రాజు ప్రజలకు తెలియజేశారు.

## అట్టహాసంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఛైర్పర్సన్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్రఛైర్పర్సన్, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, అదనపు కలెక్టర్ సంచిత్ గ్యా%శీ%గ్వర్, నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక్కా రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీవో రామచందర్ నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పలువురు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేశారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు అంతకుముందు కలెక్టరేట్ ఆవరణలో అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ఛైర్పర్సన్,.తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ గుర్నాథ్ రెడ్డి, కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డీఓ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నారాయణపేటలో ఉన్న భీష్మరాజ్ ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో సోమవారం జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన తొలి, మలిదశ ఉద్యమాల్లో వందలాదిమంది అమరులయ్యారని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్క పౌరుడు కంకణ బద్ధులై పని చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. ప్రతిఒక్కరూ తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు మిఠాయిలను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రజానీకానికి, అధికారులకు, అనధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థినీ విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన పార్టీ కార్యాలయం దగ్గర జిల్లా అధ్యక్షులు కే సత్య యాదవ్ చే జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, సాయిబన్న రమేష్ గోపాల్ యాదవ్ మిర్చి వెంకటయ్య రఘువీర్ యాదవ్ కృష్ణ ఆశప్ప క్యాతన్ రఘునాథ్ మన్నె రామకృష్ణ కుంటిమారి నరసింహులు కమలాపూర్ శ్రీనివాస్ నక్క సత్యనారాయణ జంగం శేఖర్ ప్రభ%శీ%జన్ జమీర్ పాష సూర్యకాంత్ నామాజీ ఉషన్న జాజాపూర్ మణిశంకర్ మోహన్ అన్వేష్ కురువ శీను భీమప్ప లు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జాతీయ జండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...



తెలంగాణ ఎన్నో పోరాటాల ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగింది. సమాజంలో శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ ఏర్పడిన తర్వాత అనేక రకాల వసతులు నీళ్లు, నిధులు, నియమకాలు, పోలీస్ శాఖలో నూతన వాహనాలతో పాటు, కొత్త పోలీస్ భవనలు సమకూర్చుకోవడం జరుగుతుందని ప్రస్తుతం ఆధునిక టెక్నాలజీ పెరిగింది అని సాంకేతికంగా భారతదేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా ఎదిగిందని ఇవన్నీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సమకూర్చుకోవడం జరిగింది. కావునా తెలంగాణ రాష్ట్రం ఎందరో మహానుభావుల త్యాగల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని వారి అందరిని స్మరించుకుంటూ సెలబ్రేషన్స్ చేసుకోవడం జరుగుతుంది తెలిపారు. పోలీసులు వృత్తి దైవంగా భావించి పనిచేయాలని సంఘ విద్రోహుల పట్ల కఠినంగా ఉంటూ, సాధారణ ప్రజలకు భరోసా కల్పిస్తూ ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందించాలి అన్నారు. అనంతరం పోలీస్ అధికారులు సిబ్బందికి మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లు సిఐ లు పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు హన్మంత్, గౌడి బాలిరెడ్డి, రామన్ గౌడ్, శ్రీను, కార్యకర్తలు భీమేష్, శివ, శివలింగం, ఉమేష్, పర్శరాములు, నర్సిములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నారాయణపేట లో భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూతన పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండాను జిల్లా అధ్యక్షులు కే సత్య యాదవ్ ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమ అమర వీరులకు నివాళులు అర్పించారు.ఈ కార్యక్ర మంలో పాల్గొన్నవారు మాజీ జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్, సాయిబన్న రమేష్ గోపాల్ యాదవ్ మిర్చి వెంకటయ్య రఘువీర్ యాద వ్ కృష్ణ ఆశప్ప క్యాతన్ రఘు నాథ్ మన్నె రామకృష్ణ కుంటిమారి నరసింహులు కమలాపూర్ శ్రీనివాస్ నక్క సత్యనారాయణ జంగం శేఖర్ ప్రభ%శీ%జన్ జమీర్ పాష సూర్యకాంత్ నామాజీ ఉషన్న జాజాపూర్ మణిశంకర్ మోహన్ అన్వేష్ కురువ శీను భీమప్ప లు పాల్గొన్నారు.

## ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం

### కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయం దగ్గర నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణపేట జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం జరిగింది అదేవిధంగా వారికి జోహార్లు పలుకుతూ వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నీరటి వెంకటయ్య ముదిరాజ్, నీరటి నారాయణ ముదిరాజ్, వల్కే ఆనంద ముదిరాజ్, సంద చిన్న నరసింహులు ముదిరాజ్, నీరటి అశోక్ ముదిరాజ్, టప్ప భాస్కర్ ముదిరాజ్, నీరటి మన్నెమ్మ ముదిరాజ్, వై రాములమ్మ ముదిరాజ్, నీరటి శ్రీశైలం ముదిరాజ్, నీరటి బాబా ముదిరాజ్, టప్ప కృష్ణయ్య ముదిరాజ్, గువ్వలపల్లి వెంకట రాములు ముదిరాజ్, గుండ్లకుంట వెంకటన్న ముదిరాజ్, నీరటి నరేష్ కుమార్ ముదిరాజ్, నీరటి దయ్యాల శ్రీను ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గద్వాల మేజర్ న్యూస్: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపిఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు.సంఘ విద్రోహక శక్తుల పట్ల కఠినంగా ఉంటూ,సామాన్య ప్రజలలో భరోసా కల్పిస్తూ,ఎలాంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ ఒకే రకమైన సేవలు అందిస్తునామని అన్నారు. అధికారులు మరియు సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేసి జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందిస్తూ పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి . ఎస్పీ వై.మొగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావ్, గద్వాల్ సి ఐ టంగుటూరు శ్రీను,ఆర్. ఐ వెంకటేష్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సై లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత.. మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం సరిత మాట్లాడుతూ బానిస సంకెళ్లను నుంచి విముక్తి ప్రసాదించి.60 ఏళ్ల స్వరాష్ట్ర కలను సాకారం చేసిన మన తెలంగాణ తల్లి సోనియమ్మ,రాహుల్ గాంధీ సూచనలతో పదేళ్ల కల్వకుంట్ల కుటుంబం చేతిలో బందిగా వున్న మన తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి కలిగించిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ల సారధ్యంలో అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, తాలుకా, పట్టణ, ఆయా మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు



తదితరులు పాల్గొన్నారు.

**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని స్మృతి వనంలోని అమరవీరుల స్మారకస్థూపం వద్ద మరియు పాత బస్టాండ్ లోని 1969 తెలంగాణ ఉద్యమంలో నడిగడ్డ ప్రాంతాన్నికి చెందిన కొట్టం వేణుగోపాల రెడ్డి, పాశం సర్వారెడ్డి విగ్రహాలకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత...మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ సీనియర్ సిటిజన్ ఫోరం నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రాని సాధించుకున్నమని,1969 నుంచి పోరాట ఫలితంగా 2014 తెలంగాణ రాష్ట్ర ప్రజల కళ నెరవేరిందని,అప్పటి ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ చొరవ తో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, తాలుకా, పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ జెండాను ధరూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజా రెడ్డి,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత సింహారెడ్డి,అబ్రహం,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
3 జూన్ 2025

## కలెక్టరేట్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** 12వ తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని సముదాయ కార్యాలయ ఆవరణలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధికారులకు పాత్రికేయులకు జిల్లా ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలకు కృషి చేస్తున్న జిల్లా అధికారులకు పాత్రికేయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో అధ్యక్షులు రామచంద్రారెడ్డి తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్‌ల చిత్రపటానికి పూలమాల వేసి,జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావము ఒక చారిత్రాత్మక విజయం అని రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ప్రపంచం గతంలో ఎన్నడూ చూడనటువంటి విపత్కర పరిస్థితిని ఎదుర్కొన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం, భారతదేశం పరిస్థితులను ఎదుర్కొని నడుస్తున్నదని రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదని, తెలంగాన రాష్ట్ర ఆవిర్భావానికి కారణమైన ఉద్యమకారులు, అనుమతించిన ప్రభుత్వాలకు ధన్యవాదాలు అని అసువులు బాసిన అమర వీరులకి జోహార్లు తెలిపారు. తదనంతరం ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సీనియర్ సిటిజెన్ అధ్యక్షులు వార్డెన్ చెన్నయ్య, వెంకట శెట్టి, బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,యుగంధర్ రెడ్డి, వేణుగోపాల్, సాయిరెడ్డి, సంజీవ గౌడ్, లక్ష్మయ్య తదితరులు ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో సంఘసభ్యులు పాండురంగయ్య, భగవంతురెడ్డి, వెంకట్ రెడ్డి, పాండురంగయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణా రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం లింగాల మండలం లోని వివిధ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణా రాష్ట్ర అవతరణ నేపథ్యంలో లింగాలలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, పశువుల దవఖాన, అంగన్వాడీ కేంద్రాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్, ఎంఈఓ బషీర్ అహ్మద్, ఏవో అనిల్, ఏపీఎం శ్రీహరి, ఈజీఎస్ ఏపీవో ఇమామ్‌అలీ, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సహకార సంఘం ఉపాధ్యక్షులు వెంకటగిరి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండల్ రావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతీ చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు పూజారి వెంకటయ్య, లక్ష్మణ్ నాయక్, తరుణ్, గుత్తి వెంకటయ్య, రాజు, ఇందిరమ్మ, విజయలక్ష్మి, నందిని, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో మండల రెవెన్యూ కార్యాలయం ,మండల పరిషత్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, పశు సంవర్ధక శాఖ కార్యాలయం ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం, మండల మహిళా సమైక్య కార్యాలయం ,ప్రాథమిక వ్యవసాయ పరపతి బ్యాంకు మరియు అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాలు, ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేసి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్నవారు తాసిల్దారు ప్రమీల, ఎంపీడీవో మోహన్‌లాల్, ఎస్సై వెంకట్ రెడ్డి, వ్యవసాయ అధికారి కే రమేష్, పిఎస్‌సి ఎస్ బ్యాంక్ చైర్మన్ సత్తు భూపాల్ రావు, ఎంఈఓ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంత రెడ్డి పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో సోమవారం 12వ రాష్ట్ర అవతరణ దినోత్సవమును ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ మురళీమోహన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బ్రహ్మచారి మహిళా సమాఖ్య కార్యాలయం ముందు అధ్యక్షురాలు నర్మద ఈ జి ఎస్ కార్యాలయం ముందు ఏపీవో శివ శంకర్ గౌడ్ రైతు వేదిక ముందు వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ మహేందర్ జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన వారందరికీ మండల తహసిల్దార్ 12వ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా జండా ఆవిష్కరణ



**రేవల్లి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా మండల రెవిన్యూ కార్యాలయం లొ తహసీల్దార్ లక్ష్మిదేవి కార్యాలయ సిబ్బంది సమక్షంలో జాతీయ జండా ఎగరావేశారు.పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ రజిత జాతీయ జండా ఎగరావేశారు. నాగపూర్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉమా జాతీయ జండా ఎగరావేశారు, ఆమె తో పాటు మాజీ ఎంపిటీసీ శ్రీశైలం, మాజీ సర్పంచ్ పాపులు, బీజేపీ నాయకుడు అజయ్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ నాయకులు వేణు యాదవ్,చెన్న కేశవులు , సుల్తాన్ అలీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** సోమవారం శ్రీరంగాపురం మండలం బస్టాండ్ మరియు గాంధీ విగ్రహం దగ్గర తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ నేతలు జాతీయ జెండాని ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుమ్మరి గోవిందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరిరాజు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె. ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలకేంద్రంలో నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ జాతీయ జెండా ను ఎగరేసి తెలంగాణ అవశ్యకత గురించి తెలియజేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మందడి చిదబరం రెడ్డి, కృష్ణప్రసాద్ యాదవ్, బీచుపల్లి యాదవ్, తేజ రెడ్డి, సుధాకర్ నాయుడు, మందడి కృష్ణ, రామస్వామి యాదవ్, వంశీ గౌడ్, విమ్మలంక శివ

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం లో రాష్ట్ర అవతరణ దినోత్సవం సోమవారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ పాండు నాయక్ మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో శంకర్ నాయక్ జాతీయ జెండా ఎగర వేశారు అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ చాంద్ పాషా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర గ్రామ కార్యదర్శి బాలరాజు జండా ఎగరవేశారు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఆ అధికారులు జండా ఎగరవేశారు ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం అమరచింత మండలంలో అధికారులు, అనధికారులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ రవికుమార్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయం ముందు కమిషనర్ రవిబాబు, ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీడీవో మన్నెమ్మ, పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్, మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఏవో. అరవింద్, ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, ఆయా ప్రభుత్వ కార్యాలయంలలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**చారకొండ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సోమవారం చారకొండ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో అద్దంకి సునీత, ఎంపీడీవో కార్యాలయంలో ఇసాక్ హుస్సేన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దా డాక్టర్ మంజు భార్గవి, ఆయుర్వేద వైద్యశాల వద్ద డాక్టర్ గాయత్రి, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారిని తనుజ రాజ్, పిఎసిఎస్ కార్యాలయం వద్ద జెల్ల గురువయ్య గౌడ్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శంషోద్దీన్, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గణేష్, మండల మహిళా సమైక్య కార్యాలయం వద్ద ఏపీవో రాములు, అంగన్వాడి కేంద్రాల వద్ద అంగన్వాడి టీచర్లు జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ విద్యాధర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ జగన్ మోహన్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, జెసిబి వెంకటయ్య, కేశముని శంకర్ గౌడ్, వివిధ ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యమకారులకు ఘన సన్మానం



**పాలమూరు మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమం లో ముందు బాగాన నడిచి పోరాడిన జిల్లా కేంద్రంలోని మహిళా ఉద్యమకారులకు సోమవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడానికి అనేక ఉద్యమాలు, పోరాటాలు గుర్తు చేసుకున్నారు. సన్మానం పొందిన వారిలో మదర్ థెరిసా సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ మరియు తెలంగాణ ఉద్యమ కారకురాలు సాజిదా సికిందర్,, సుజాత, సాధన వెంకటేష్ ఉన్నారు. కార్యక్రమంలో హబీబా ఖాజా బేగం, నరసింహులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**చారకొండ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సోమవారం చారకొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎదిరే రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో చెరుకుపల్లి చౌరస్తాలోని అమరవీరుల స్తూపం వద్ద సామాజిక కార్యకర్తలు పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ మాజీ డైరెక్టర్ గుండె యాదగిరి గౌడ్, మహేష్ గౌడ్, గుండె మల్లేష్ గౌడ్, సరిరామ్ నాయక్, చింతపల్లి మహేష్ గౌడ్, మట్ట అనిల్ గౌడ్, జుమ్లాలాల్, ఎదురే వెంకటయ్య, బాడిగ గిరి గౌడ్, రాకేష్, పవన్ చారి, సురేష్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులు చిన్న తనం నుండే చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం అన్నారు. మహబూబ్నగర్ డిస్టిక్ క్రికెటర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ లీగ్ పోటీలను, అంతర్ జిల్లా అండర్ 19 వన్డే మ్యాచ్ లో నాగర్ కర్నూల్ నారాయణపేట జట్లు పాల్గొనగా సోమవారం ఉదయం జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ మినీ స్టేడియం గ్రౌండ్లో ప్రారంభించి, కొంతసేపు క్రికెట్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనం తరం ఎస్పీ మాట్లాడుతు విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శరీర దారుఢ్యాన్ని పెంచ డానికి మరియు ప్రాంతాల మధ్య సమన్వయం కొరకు స్నేహభావం పెంపొందిం చేందుకు ఉపయోగపడ తాయన్నారు. జిల్లా వైద్యా ధికారి చంద్రమోహన్ పాల్గొని నారాయణపేటలో ఈ సెలక్షన్ పోటీలు నిర్వహించడానికి సహకరించిన ఎండీసీఏ కార్యదర్శి రాజశేఖర్ గారికి అభినందించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రైనీ ఎస్ఐ రేవతి,డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, పరిశీలకులు మహమ్మద్ మక్తర్ అలీ ,కోచ్ రమణ, సేవా భారతి శ్రీనివాస్ గౌడ్, కోచ్ అజయ్ కుమార్ ,చెన్నారెడ్డి, కోటి రవి ,అత్తర్ పాషా తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా స్థాయి లో ఎంపిక చేస్తారు.

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**వంగూరు మేజర్ న్యూస్ :** బడిబాట కార్యక్రమాన్ని డ్యూటీ పరంగా కాకుండా సామాజిక కోణంలో శ్రమించి విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి గన్నోజు బ్రహ్మచారి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం నందు బడిబాట కార్యక్రమం పైసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్ కాలేజ్ వరకు ఒకే విద్యా ప్రాంగణంలో విద్యాబోధన జరిగే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వంగూరు మండలాన్ని ఎంపిక చేసిందన్నారు. దీన్ని పురస్కరించుకొని మరింత ఉత్సాహంగా సామాజిక సేవాదృక్పథంతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందే విధంగా నడిపించాలని సూచించారు. ఎంఈఓ మురళీ మోహన చారి మాట్లాడుతూఈనెల 6వ తేదీ నుండి 20వ తేదీ వరకు విద్యార్థి యొక్క తల్లిదండ్రులతో సంప్రదించి వివిధ కార్యక్రమాల ద్వారా పిల్లలను పెద్ద సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాలల నుండి విచ్చేసిన ప్రధాన ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శులసలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఏపీఎం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థి విద్యార్థులకు కొలతల ఆధారంగా యూనిఫామ్స్ విద్యార్థుల పేర్లు ఉండే విధంగా కుట్టించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మురళీమోహన్ మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు ఏపీఎం శ్రీనివాసులు మండల సమైక్య అధ్యక్షురాలు నర్మద ప్రధానోపాధ్యాయులు సుధారాణి మురళీధర్ రెడ్డి విద్యాసాగర్ శశాంక్ రమేష్ గ్రామపంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ గా డాక్టర్ రవీందర్ రెడ్డి నియామకం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీలో గణిత శాస్త్ర విభాగం లో దశాబ్దానికి పైగా అధ్యాపకునిగా పనిచేస్తున్న డాక్టర్ రవీందర్ రెడ్డిని ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ గా నియమిస్తూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె ప్రవీణ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రజల అభీష్టాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియమ్మ..... అమరవీరులకు అన్యాయం చేసింది బి అర్ ఎస్ ....

**- వనపర్తి ఐటీ పార్కుకు జయశంకర్ నామకరణం చేస్తాం.. ఎం ఎల్ ఏ తూడి మేఘా రెడ్డి...**

**- వనపర్తి లో తెలంగాణ అమరవీరుల స్థూపం ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఏం.ఎల్.ఏ**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజల అభిస్తాన్ని గుర్తించి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని ఏం ఎల్ ఏ మేఘా రెడ్డి అన్నారు. వనపర్తిలో నిర్మించి తలపెట్టిన ఐ టి టవర్కు ప్రొఫెసర్ జయశంకర్ పేరును పెట్టనున్నట్లు ప్రకటించారు. రూ. 3.కోట్ల అఫ్డవిట్ చూపిన వ్యక్తి రూ.10 కోట్లకు పరువు నష్టం దావా ఇస్తే 50 కోట్లు అఫిడవిట్లో చూపిన వ్యక్తి కి 100 కోట్లకు వేయడం తప్పులేదు దేవుడులాంటి మా చిన్నారెడ్డి ని అవమానపరిచిన మీకు తగిన బుద్ధి చెప్పడం ఖాయం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి గౌరవించుకున్న ఎమ్మెల్యే అమరవీరుల స్తూపం ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తుఎగిసిన ఉద్యమంలో అమరులగా నిలిచిన అమరవీరులను, తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు తీవ్ర అన్యాయం చేసింది బి అర్ ఎస్ దయ్యాల పార్టీ నేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో నిర్మించ తలపెట్టిన తెలంగాణ అమరవీరుల స్తూపం శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు గత 60 సంవత్సరాలుగా తొలి, మలిదశ ఉద్యమాలలో పాల్గొని ఎంతోమంది తెలంగాణ వాదులు, విద్యార్థులు అమరులయ్యారని, రాష్ట్ర సాధనకై అమరులైన కుటుంబాలను ఉద్యమకారులను నమ్మించి వంచించింది బి అర్ ఎస్ దయ్యాల పార్టీ నేనని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్ర మొత్తం ఏకమై ఉవ్వెత్తు నిరసనలు చేపడితే (చిన్నమ్మ) సుష్మా స్వరాజు గారి తో పాటు ఎంతోమంది పార్లమెంట్లో నిరంతరాయంగా గళం వినిపించిన విషయాన్ని ఆయన గుర్తుకు చేశారు ఎట్టకేలకు తెలంగాణ తల్లి సోనియాగాంధీ సాహసోపేతమైన నిర్ణయంతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు తెలంగాణ తల్లి సోనియా గాంధీ నిర్ణయంతోనే రాష్ట్రం సిద్ధించిందని ఢిల్లీ వెళ్లి కాళ్లు మొక్కిన కల్వకుంట్ల కుటుంబం స్వార్థపూరిత రాజకీయ పాలనతో తెలంగాణ రాష్ట్రానికి ప్రజలకు అమరులకు తీరని నష్టం చేసిందని ఆయన విమర్శించారు తెలంగాణ వాదం ఎంతో బలంగా వినిపించిన 2014 ఎన్నికలలో ఓటమిపాలైన కొందరు నాయకులు మాలాంటి ఎందరో నాయకుల కష్టంపై 2018 ఎన్నికలలో విజయం సాధించి అమరులను, మాలాంటి వారిని మరిచిపోయి ఇష్టానుసారంగా వ్యవహరించి వనపర్తిని ధ్వంసం చేశారని ఆయన అన్నారు పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమకారుల స్థూపం నిర్మించేందుకు స్థలం దొరకలేదా అని ఆయన సూటి ప్రశ్న వేశారు గజ్జ కట్టి గలమెత్తి గర్జించిన గద్దర్ లాంటి విప్లవ నాయకులను సైతం అవమానపరిచిన వారికి నేడు తగిన శాస్తి జరిగిందని దూషించార పాలనలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న స్వర్గీయ గద్దర్ గారి కుటుంబంలో నుంచి ఆయన కుమార్తె వెన్నెల ని తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమించి గౌరవించుకున్నది తెలంగాణ సర్కార్ అని ఆయన పేర్కొన్నారు నాడు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా ఉండి అప్పటి వనపర్తి ఎమ్మెల్యే అయిన డాక్టర్ చిన్నారెడ్డి ని ఎన్నో రకాలుగా అవమానపరిచిన నాయకులు నేడు తమను అవమాన పరుస్తున్నారని అగౌరవ పరుస్తున్నారని రచ్చ కెక్కి పరువు నష్టం జరిగిందంటూ 10 కోట్లకు కోర్టు నోటీసులు పంపించడం హాస్యాస్పదమన్నారూ ఎన్నికల సమయంలో రూ 3కోట్ల ఆస్తులు చూపించిన వ్యక్తులు నేడు 10 కోట్లకు పరువు నష్టం వేయడం ఆశ్చర్యకరమన్నారూ ఎన్నికల సమయంలో 50 కోట్ల రూపాయల ఆస్తులు చూపించిన నేను 100 కోట్ల రూపాయల పరువు నష్టానికి నోటీసులు పంపిస్తానని అన్నారు నాడు ప్రణాళిక బోర్డ్ వైస్ చైర్మన్ గా ఉన్న రోజున స్థానిక వనపర్తి ఎమ్మెల్యేగా ఉన్న డాక్టర్ జి చిన్నారెడ్డి ని ఎన్నో అవమాన మాటలు మాట్లాడిన ఇలాంటి నాయకులపై పరువు నష్టం వేయడం సమంజసమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు తెలంగాణ ఉద్యమ సమయంలో పోరాడిన ఉద్యమకారులపై ఎన్నో కేసులు ఉన్నాయి కానీ పదవులు పొందిన మీ ఇంట్లో మీపై ఎన్ని కేసులు ఉన్నాయో బహిర్గతం చేయాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు తెలంగాణలో దయ్యాల పార్టీలతో పాటు దేవత లాంటి కాంగ్రెస్ పార్టీ సైతం ఉందని కాంగ్రెస్ పార్టీ పాలనలో నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు తెలంగాణ జాతిపితంగా ప్రొఫెసర్ జయశంకర్ పేరుని ఎప్పటికైనా ప్రజలు గుర్తుపెట్టుకుంటారని అలాంటి ప్రొఫెసర్ జయశంకర్ గారి పేరును వనపర్తి లో నిర్మించబోయే ఐటి టవర్కు పెట్టబోతున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు వనపర్తిలో తెలంగాణ ఉద్యమకారుల పేరున మెడికల్ కళాశాల వద్ద ఉన్న చౌరస్తాకు తెలంగాణ చౌరస్తా అని తీర్మానించనున్నట్లు ఆయన పేర్కొన్నారు వనపర్తి పట్టణంలో తెలంగాణ స్థూపంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు వనపర్తి లోని తెలంగాణ ఉద్యమకారులను సముచితంగా గౌరవించుకుంటామని వారికి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, 250 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించి తీరుతామని ఎమ్మెల్యే వివరించారు తెలంగాణ నియోజకవర్గ ప్రజల విలువను కాపాడేందుకు తాను కట్టుబడి ఉంటానని వనపర్తి నియోజకవర్గానికి పెద్ద జీతగాడిలా పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలువురు తెలంగాణ ఉద్యమకారులను శాలువాలతో సన్మానించి సముచితంగా గౌరవించుకున్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, ఉద్యమకారులు యోగానంద రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, మహమ్మద్ లతీఫ్, రాజశేఖర్ రెడ్డి, మన్సూర్ అలీ, చీర్ల సత్యం సాగర్, ఎండి కాజా, కూరగాయల రవి, ఏఆర్ గౌడ్, దేవన్న నాయుడుతో పాటు పలువురు ఉద్యమ కారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిపో మేనేజర్‌తో సూర్య దిన పత్రిక ముఖాముఖి...... ప్రయాణికులను గమ్యానికి చేర్చడమే ఆర్టీసీ లక్ష్యం

**- డిపో మేనేజర్ లావణ్య**




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రగతిపథంలో పయనించాల్సిన ఆర్టీసీ డిపో స్థానికంగా ఎదురవుతున్న కొన్ని అడ్డంకులతో ఆర్థికంగా ఎగుడుదిగుడులను అధిగమిస్తూ ముందుకు సాగుతుంది . డిపో మనుగడ కోసం ఆదాయ మార్గాలను అన్వేషించి నారాయణపేట ఆర్టీసీ డిపోను అభివృద్ధి దిశగా స్థిరంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని డిపో మేనేజర్ లావణ్య స్పష్టం చేశారు . ప్రయాణికులకు అందిస్తున్న రవాణా సేవలు , డిపో ప్రస్తుత పరిస్థితిపై ' సూర్య దిన పత్రిక ' సోమవారం ముఖాముఖి నిర్వహించింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అతిపెద్ద బస్సు డిపో నారాయణపేట డిపో ఒకటని ప్రయాణికులను గమ్యానికి చేర్చే లక్ష్యంగా సంస్థ పనిచేస్తుందని జిల్లాలో ఉన్న ప్రతి గ్రామానికి ప్రగతి రథచక్రాలు చేరుకునే విధంగా చర్యలు చేపడుతున్నామని ఆర్టీసీ సంస్థ అభివృద్ధి లక్ష్యంగా నారాయణపేట డిపో పని చేస్తుందని తెలియజేశారు. ప్రస్తుతం పాఠశాల సెలవులు ఉండటంవల్ల కేవలం విద్యార్థుల కోసం కేటాయించిన బస్సులను హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల కోసం ఉపయోగిస్తున్నామని అన్నారు. డిపోలో 90 బస్సులు ఉన్నాయి. వాటిలో 45 ఆర్టీసీ , 45 అద్దె బస్సులు రోజూ 20 రూట్లల్లో సుమారు 35 వేల కిలోమీటర్లు తిరుగుతున్నాయి . 39 వేల మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాం . దాదాపు రూ 23 లక్షల వరకు రాబడి ఉంది . ఇందులో కొత్తగా వచ్చిన 26 బస్సులు కాగా 23 బస్సులు రిప్లేస్మెంట్ లో ఉన్నాయని ఒక్క ఎక్స్ ప్రెస్ రెండు పల్లె వెలుగు డిపోకు కొత్తగా రాగా ఇంకా రెండు ఎక్స్ప్రెస్ లకి ఒక పల్లె వెలుగు అవసరంపై అధికారులకు దరఖాస్తులు కూడా పెట్టడం జరిగింది అది త్వరలోనే వచ్చే అవకాశం ఉందని ఉన్నారు. అలాగే జిల్లా ప్రజల ప్రయాణికుల అభిప్రాయం మేరకు అతి త్వరలోనే లోకల్ టూర్ ప్యాకేజీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రయాణికులు కోరుకున్న మేరకు అవసర నిమిత్తం ఆర్టీసీ సంస్థ దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా వాటిపైన పై అధికారులతో చర్చించి బస్సులో ఏర్పాటుకు కోసం చర్యలు చేపడతామని పేర్కొన్నారు. బస్టాండ్ ఆవరణలో కొంత సమస్య ఉంది . వర్షం వస్తే ఇబ్బందులు వస్తున్నాయి . ఈ సమస్య పరిష్కారానికి త్వరలో ఆవరణ మొత్తం సీసీతో నిర్మాణం చేస్తాం. అందుకూ ప్రపోజల్ పెట్టడం జరిగింది. బస్టాండ్లో ప్రయాణిలకు బెంచీలు , ఫ్యాన్లు అందుబాటులో ఉన్నాయి. పోలీస్ వారి సహకారంతో బస్టాండ్ లో సీసీ కెమెరా ఏర్పాటు కూడా చేయడం మంచి నీటి సౌకర్యం మరమత్తులు చేపట్టడం జరిగింది ఇంకేమైన సమస్యలు ఉంటే గుర్తించి చర్యలు తీసుకుంటాం. కొత్త రూట్లను గుర్తించి అదనంగా బస్సులను తీసుకువచ్చి సంస్థకు వివిధ ప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తుల ద్వారా ఆదాయం పెంపుదలపై దృష్టి పెట్టీ బస్టాండ్లో వ్యాపార దుకాణ సముదాయాల ద్వారా మరింత ఆదాయాన్ని రాబట్టేందుకు చర్యలు తీసుకుంటాం బస్టాండ్లో వాహనాల పార్కింగ్ నిర్వహణకు టెండర్ పెట్టడం జరిగింది ఎవరు ముందుకు రాకపోవడంతో రిటైండర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఎవరైనా ముందుకు వచ్చినట్టు పరిశీలన చేసి అప్పగించడం జరుగుతుందని తద్వారా కూడా సంస్థ రాబడి అభివృద్ధి చేస్తాం కార్గో సేవల ద్వారా కొంత ఆదాయం మెరుగుపడింది ఈ సేవలు విస్తృతం చేస్తాం ఇందుకోసం ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటాం అని తెలియజేశారు. అలాగే ప్రతిరోజు నారాయణపేట నుండి హైదరాబాద్ కు ఉదయం 4:30, 5:30 , 6: 20, 9:20, 10:00, 14: 20 , 15:30, 16:20 , 18:00 హైదరాబాద్ నుండి నారాయణపేట కు 1:30, 9:15, 10:15 , 11:00, 11:45, 19:20, 21:00, 23:00 బస్సు సౌకర్యం ఉన్నట్లు పేర్కొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ డ్ ఫలితాలలో వాగ్దేవి ప్రభంజనం




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** దేశంలోని ప్రతిష్టాత్మకమైన 23 ఐఐటీల్లో బీటెక్ మరియు బిఎస్ కోర్సులలో ప్రవేశాల కోసం మే 18 వ తేదీన నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల చెందిన విద్యార్థిని అశ్విని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి 2610 ర్యాంక్ సాధించినదని సోమవారం కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ,అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితం రాబట్టడం చాలా ఆనందంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ఐఐటి అకాడమీ ఇన్చార్జ్ పావని రెడ్డి ,అధ్యాపకులు యాకూబ్, గోవిందరాజులు, సందీప్, మహేష్ గౌడ్, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్ పలితాలలో సత్తా చాటిన రిషి




**పాలమూరు మేజర్ న్యూస్:** జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి చెందిన రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి తమ సత్తా చాటారు. జాతీయ స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులనుకళాశాల చైర్ పర్సన్ చంద్రకళ వెంకట్, చీఫ్ అకాడమిక్ అడ్వైజర్ వెంకటయ్య సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఇండియా స్థాయి అత్యుత్తమ ర్యాంకుల్లో అభితేజ 209, సుచిత్ర 726, భాను ప్రసాద్ 1169, విజయ్ కుమార్ 1621 ర్యాంకు, సాయి తేజశ్రీ 1664, ప్రణీత్ కుమార్ రెడ్డి 1692, రాథోడ్ రమేష్ 2321, వర్షిని 4454, మధు 7793 ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డీన్ భూపాల్ రెడ్డి, ఐఐటి డీన్ కళ్యాణ్ బాబు, అకాడమిక్ డీన్ లక్ష్మారెడ్డి , ప్రిన్సిపల్స్ ప్రసన్న కుమారి , వెంకట్ రమణ, రాఘవేంద్రరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహంలో 65 సీట్లు ఖాళీ



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న బీసీ ప్రభుత్వ వసతి గృహంలో 65 సీట్లు ఖాళీ ఉన్నాయని వార్డెన్ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు వెంటనే అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి కులము, ఆదాయము, ఆధార్ కార్డు తీసుకొని బిసి వసతి గృహంలో సమర్పించాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని మండలంలో ప్రభుత్వ ,ప్రవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## తలకిందులుగా జాతీయ జెండా

### - జాతీయ జెండాకు అవమానం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో జాతీయ జెండాకు అవమానం జరిగింది. దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఇందిరమ్మ కట్ట వద్ద జాతీయ జెండాను ఎగురవేసి తలకిందులుగా వెళ్లదీసి. అవమానించడం జరిగింది. వెంటనే గమనించి కిందికి దించి సరిచేసి మళ్లీ ఎగురవేశారు.. తలకిందులుగా ఎగరవేసినందుకు .స్థానికులు చూసి విడ్డూర పోయారు.

## జడ్చర్ల పట్టణంలోని జాతీయ రహదారి పై ప్రజలు అపోహలకు పోవద్దు

### - బాదేపల్లి బస్టాండ్‌కు బస్సులు వెళ్లేందుకు రోడ్డు ఉంది
### - జాతీయ రహదారి విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి పరిహారం రాలేదు
### - విగ్రహాల రాజకీయాలు వద్దు - మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల పట్టణంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ లో బాదేపల్లి పాత బస్టాండ్ కు వెళ్లేందుకు రోడ్డు ఉందని దీని పై ప్రజలు ఎలాంటి అపోహలకు పోవొద్దని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఆయన పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జడ్చర్ల నియోజక వర్గ అభివృద్ధి తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని అన్నారు. ఇటీవల తన పై రోడ్డు డిజైన్ మార్పు చేశారు అని వస్తున్న ఆరోపణల గురించి మాట్లాడుతూ జడ్చర్ల నుంచి కోదాడ వరకు, జడ్చర్ల నుంచి చించోడ్ వరకు జాతీయ రహదారి విస్తరణ భాగంగా నేషనల్ హైవే అధికారులు తనకు ముందుగా సమాచారం ఇవ్వలేదని టెండర్ ప్రక్రియ పూర్తి అయిన తరువాతే తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. మొదటి డిజైన్ వల్ల పాత బజార్, కొత్త బజార్ రెండు ప్రాంతాలకు వెళ్లేందుకు వీలు లేకుండా ఉండేదన్నారు. దీంతో టెండర్ అయిన్ కూడా అధికారులతో మాట్లాడి రెండు ప్రాంతాల ప్రజలకు అనుగుణంగా ఉండే విధంగా మార్పు చేయించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ చౌరస్తా పెద్దగా వస్తుందని, అంబేద్కర్ చౌరస్తా త్రిభుజ ఆకారంలో వస్తుందని స్పష్టం చేశారు. ఇటీవల విగ్రహాల తొలగింపు కోసం నిర్వహించ సమావేశంలో జరిగిన గందరగోళంలో అధికారులు విగ్రహాలు తీయక పోతే బాదేపల్లి కి వెళ్లేందుకు రాదు అని అనడంతో ప్రజల్లో ఒక రకమైన తప్పుడు సంకేతం వెళ్లిందని దీంతో కొంత గందర గోళం మొదలైందన్నారు. అలాగే జాతీయ రహదారి విస్తరణ పనులలో ఇండ్లు ప్లాట్లు కోల్పోయిన బాధితులకు ఎక్కడ కూడా నష్ట పరిహారం ఇవ్వలేదని కేవలం యాభై ఫీట్ల తర్వాత కూడా నష్ట పోయిన వారికి మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బాధితులకు నష్ట పరిహారం ఇప్పిస్తా అనడం సంతోషమని బాధితులకు న్యాయం జరిగితే మంచిదే అన్నారు. ఇక పట్టణంలో విగ్రహాల తొలగింపు అధికారులకు సవాల్‌గా మారిందని ప్రజలు, కుల సంఘాల నాయకులు, అన్ని పార్టీల నాయకులు కూడా విగ్రహాల తొలగింపుకు సహకరించాలని రోడ్డు వేసిన తర్వాత తిరిగి వాటిని ప్రతిష్ట చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, నాయకులు బాదేపల్లి రంజిత్ బాబు, పిట్టల మురళి, దేవ, ప్రశాంత్ రెడ్డి, నందకిశోర్ గౌడ్, ఉమాశంకర్ గౌడ్, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## జొన్న, వరి ఉచిత విత్తనాలు రైతులకు పంపిణీ : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం రైతులకు విత్తనాభివృద్ధిలో నాణ్యమైన విత్తనాలను పంపించేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ మరియు మండల వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో రైతులకు జొన్న మరియు వరి ఫౌండేషన్ విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని రెవెన్యూ విలేజ్ చెందిన ముగ్గురు రైతులను ఎంపికచేసి వరి, జొన్న విత్తనాలను అందజేశారు. రైతులు విత్తనాభివృద్ధి చేసి ఇతర ఇతర రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలని సూచించారు. రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దని రైతులకు ఎమ్మెల్యే సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఎవరైనా కల్తీవిత్తనాలు మరియు కల్తి మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ప్రతి గ్రామాన్ని విత్తనాభివృద్ధి గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలెం వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ భాను శ్రీ ,మండల వ్యవసాయ అధికారి కే రమేష్ , మండల పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మున్సిపాలిటీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ వ్యవసాయ అధికారులు రైతులు ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పురభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పురభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుద్ధ్యం, నీటి సరఫరా సిబ్బందికి, డ్రెస్సులు, నిత్యావసర సరుకులు, హఫ్రాన్స్, గ్లౌజస్, షూస్, పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని పుర సిబ్బంది, మహిళా సంఘాల గ్రూపులతో పుర కార్యాలయం నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మిగిలి ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తదితర మౌలిక వసతులు కల్పించేందుకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, కమిషనర్ మహమ్మద్ షేక్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు జిల్లెల్ల రాములు, జగన్, భూపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, గోరటి శ్రీను, ఎజాస్, రవీందర్, రాహుల్, వెంకటయ్య గౌడ్, రేష్మా బేగం, మసూద్, శ్రీకాంత్, రామరాజు, చిన్న, దామోదర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, బాలరాజు, సురేందర్ రెడ్డి, హనుమ నాయక్, రమకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పాండురంగారెడ్డి, సంతు యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, ఆరిఫ్, జంగయ్య, శ్రీకాంత్, పుర సిబ్బంది ఉన్నారు.

## అప్రెంటిసిప్ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

### - యన్‌టిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల లో 2025 -26 విద్యా సంవత్సరం లో డిగ్రీ లో అప్రంటీషిప్ కోర్సులు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** యన్‌టిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ మహబూబ్‌నగర్‌లో నూతనంగా అప్రెంటిసిప్ సెక్టార్ స్కిల్ కోర్సులు, బి. కాం.లో బి ఎఫ్ ఎస్ ఐ ,బి యస్ సి. లో మార్కెటింగ్ అండ్ సేల్స్, ఫార్మా మెడిటెక్ కోర్సులు 2025-26 విద్యా సంవత్సరంలో ప్రారంభించామని కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ సోమవారం ఈ ప్రకటనలో తెలిపారు.ఈ కోర్సులో జాయిన్ అయిన విద్యార్దులకు రెగ్యులర్ క్లాస్ లతో పాటు అప్రంటీషిప్ (శిక్షణ)ఇవ్వడం జరుగుతుంది. ఈ కోర్సులో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.దోస్త్ ద్వార డిగ్రీ లో అడ్మిషన్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి చివరి తేదీ ఈ నెల 21 తారీఖు .వెబ్ ఆప్షన్స్ ఇవ్వడానికి చివరి తేదీ ఈ నెల 22 .యన్ టి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ అన్ లైన్ దరఖాస్తు కొరకు విద్యార్థులకు సహాయం చేయడానికి వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్ మంజూరు చెయ్యడం జరిగింది. విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం లో ఎవైన సమస్యలు ఎదురైనచో వారు యన్ టి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సంప్రదించి పరిష్కారం పొందవచ్చు.ఇతర వివరాలకు కోర్సు కోఆర్డినేటర్ మదు సూదన్ శర్మ 9440842201 ను సంప్రదించవవచ్చని కళాశాల ప్రిన్సిపల్ అచార్య. వి. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350